THE ANDHRA PATRIKA-MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్‌పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

34118

శ్రీమద్భగవద్గీత
(గ్రంథకర్త,
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెలరు 4-8-0 పోస్టేజి రు. 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No M, 1118 సంపుటం 38. సంచిక 249 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO బుధవారం 12-12-1951 వెల 1 అణా. హోల్సేల్ 0-1-2.

కొరియా యుద్ధఖైదీల మార్పు సమస్య పరిశీలనకు కమ్యూనిస్టుల అంగీకారం

పండిట్ నెహ్రూ ఆంధ్ర ప్రాంత పర్యటన

ప్రజానీకానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి

మదరాసు, డిసెంబరు 11: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారి ఆంధ్రదేశ సంచార కార్యక్రమంగూర్చి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్ర ప్రజానీకానికి నేడు ఈవిధంగా ఒక విజ్ఞప్తి చేశారు

"మన జవహర్‌లాల్ నెహ్రూ ఈ నెల 26, 27 తేదీలలో ఆంధ్రదేశానికి వస్తున్నారు ఇది మన కెంతో సంతోషమైన విషయం. సమ్యాంధ్ర దేశ చరిత్రలో ఈ రెండు రోజులు అత్యంత ముఖ్యమైనవి. లక్షలాది ఆంధ్రులు తమ దేశం యొక్క, అంతేకాదు సర్వ ప్రపంచం యొక్క ఉత్తమ నాయకుని దర్శించి, వారి సందేశాన్ని వినటానికి ఇదిమహావకాశం నెహ్రూ సంచార కార్యక్రమం ప్రజానీకం యావత్తుకు తెలియజేయ వలసిందిగా జిల్లా కాంగ్రెసు సంఘాలకు విజ్ఞప్తి చేస్తూవున్నాను. తుదపల్లె ప్రజానీకానికి తమ ప్రియ నాయకుని చూసేభాగ్యం కల్గించటంలో ఏ విధమైన లోపం రాకుండా జిల్లా కాంగ్రెసు సంఘాలు కాంగ్రెసు కార్యకర్తలు నాయకులు ప్రచారం జరపాలి. మన ఏకైక నాయకుని పట్ల వారు పొరధిగ వున్న సంస్థలపట్ల తమ ఆదరాభిమానమును గాఢ విశ్వాసమును ప్రకటించ గలందులకై అసంఖ్యాకములుగ సమావేశ మవ్వాలని ప్రజలకు నా విజ్ఞప్తి. కాలవ్యవధి లేనందు వలన ఆదోని, చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాలకు కాంగ్రెసు అధ్యక్షుడు రావటం పడదని చెప్పటానికి నేను విచారిస్తూవున్నాను. ఈ జిల్లాల ప్రజలు తమకు దగ్గరలో ఏర్పాటు చేయబడిన సమావేశాలకు తప్పకుండా హాజరైవారి సందేశాన్ని ముఖతఃవినగలరని ఆశిస్తూవున్నాను. సమావేశాలను క్రమశిక్షణతో జరపటం నెహ్రూకెంతోయిష్టం కనుక వారి అభీష్టాన్ననుసరించి సమావేశాలు ఎంతో పెద్దవై నప్పటికీ ప్రజలుశాంతంగా, క్రమబద్ధంగా వుండుటఅత్యావశ్యకం. తమ అభిమాననాయకుడు కాంగ్రెసు అధ్యక్షుడుఅయిన శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు ఆంధ్రదేశం హృదయపూర్వకంగా స్వాగతంఇస్తుందనే నాగాఢవిశ్వాసం.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారు నేడు మా ప్రతినిధితో మాట్లాడుతూ నెహ్రూ పర్యటన ఏర్పాట్ల నిమిత్తం-తాము ఈ నెల 14 తేదీనుండి 25 వరకు వివిధ జిల్లాలలో సంచారము చేయనున్నామని చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డిగారి కార్యక్రమం. డిసెంబరు 14, 15, 16 అనంతపురం జిల్లా; 17 కర్నూలుజిల్లా; 18 గుంటూరు జిల్లా; 19 విజయవాడ; 20 పశ్చిమగోదావరి జిల్లా; 21 తూర్పు గోదావరిజిల్లా; 22 విశాఖపట్నం జిల్లా విశాఖపట్నంనుండి మదరాసు వచ్చి పండిట్ నెహ్రూకు స్వాగతం ఇచ్చేందుకు 25 తేదీన చెంగల్పట్టు వెడతారు

బందోబస్తు ఏర్పాట్లు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిగారు నిన్న పాయంత్రం ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారి గదిలో హోంశాఖ కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి ఐ. సి. ఎస్ పోలీసుఇన్ స్పెక్టరు జనరల్ చీఫ్ సెక్రటరీలతో నెహ్రూ ఆంధ్రదేశ పర్యటన సందర్భమున రక్షణయేర్పాట్లు, పోలీసు బందోబస్తు గూర్చి సంప్రదించారు.

శ్రీ రెడ్డిగారు ఇవ్వాళ ప్రభుత్వాధికారులు దక్షిణరైల్వే జనరల్ మేనేజరు శ్రీ రామానుజంగార్లతో రైల్వే యేర్పాట్లుగూర్చి చర్చించారు

నెలాఖరువరకూ సంజీవరెడ్డిగారి పర్యటన రద్దు

విజయవాడ, డిసెంబరు 10: అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు పండిట్ జవహరిలాల్ నెహ్రూ, ఆంధ్రలో పర్యటించనున్నారు గనుక, యీ నెల 29వ తేదీవరకు, తన పర్యటన కార్యక్రమం రద్దుచేసుకొన్నానని, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు పత్రికా విలేఖరులతో

(3-వ పేజి చూడుడు)

విశాఖపట్నం నౌకా నిర్మాణశాల అభివృద్ధి

సంప్రతింపులకు ఫ్రెంచి ఇంజనీరు ఢిల్లీరాక

న్యూఢిల్లీ, డిసెంబరు 10: విశాఖపట్నం నౌకానిర్మాణశాల విస్తరణలో తమకంపెనీ పాల్గొనేవిషయమై సంప్రతించేనిమిత్తం ఎట్లర్స్ ఎసాంటిర్స్ డిల్వార్ అనే సుప్రసిద్ధ ఫ్రెంచి నౌకానిర్మాణసంస్థ ప్రతినిధి టెలిగ్రాఫ్ ఢిల్లీకివచ్చాడు.

ఈ నౌకానిర్మాణశాలను విస్తరించేనిమిత్తం భారతి ప్రభుత్వం త్వరలోనే ఒక లిమిటెడ్ కంపెనీ పెట్టబోతున్నది సింధియా కంపెనికూడా ఇందులో భాగంఉంటుంది. ఇందులోచేరే విషయమై చర్చించటానికే ఫ్రెంచి ప్రతినిధి ఇక్కడికువచ్చాడు.

పెట్టుబడికి ధనం లభ్యం కాగలందుకు ఆదాయపు పన్ను స్థాయి తగ్గించాలి-కలకత్తావాణిజ్యమండలిఅభ్యర్థన

కలకత్తా, డిసెంబరు 10: అసోసియేటెడ్ ఛాంబర్సు ఆఫ్ కామర్స్ వార్షిక సమావేశంలో భారత ఆర్థిక శాఖామంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ నేడు చేసిన ప్రసంగంపట్ల ఇక్కడి వాణిజ్య వర్గాలవారు హర్షం వెలిబుచ్చారు. రిజర్వుబ్యాంకు వడ్డీరేటు హెచ్చింపు, అంతర్జాతీయ పరిస్థితుల పరిణామంగా ద్రవ్యోల్బణం పెరగడము, ఆయన చెప్పిన మాటలు, ఆదాయపు పన్ను సవరణబిల్లు మార్చుచేసే విషయంలో ఆయన ఇచ్చిన హామీ "చాల సంతృప్తికరంగా" ఉన్నట్లు ఈ వర్గాలవారు చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వ సెక్యూరిటీలు కొట్టుపెట్టి డబ్బు తీసుకొనడంలో ఇక ముందు కూడా చిక్కేమీ ఉండదని ఆయన చెప్పినది వారికి సంతృప్తికరంగా ఉన్నది. ఆదాయపుపన్ను సవరణ బిల్లు ఆమోదించబడే తేదినుండి మాత్రమే అమలులోనికి వస్తుందికాని, ఇంతకు ముందునుంచి అమలుపరచడం జరుగదనీ, ఉద్యోగులకు కల్పించే సౌకర్యాలకు ఆయ్యే వ్యయంపై పన్ను విధించడం జరుగదనీ శ్రీ దేశముఖ్ అన్నారు. ఇదే తమకు అత్యంత ప్రధానమైన విషయమని వాణిజ్య వర్గాలవారు చెప్పారు.

తీర్మానాలు

ఆదాయపుపన్ను స్థాయి తగ్గించమని అధ్యర్థిస్తు అసోసియేటెడ్ ఛాంబర్సు ఆఫ్ కామర్స్ వార్షిక సమావేశం ఈ రోజున ఒక తీర్మానం చేసినది. పరచవర్త ప్రణాళిక లక్ష్యానికి అనుగుణంగా ఆర్థికాభివృద్ధికిగాను పెట్టుబడుల సేకరణకు దోహదం చేసే నిమిత్తం ఇట్టిచర్య అవసరమని ఆ తీర్మానంలో ఉన్నది.

వార్షిక సమావేశం చేసిన మరొక తీర్మానంలో ఇలా ఉన్నది.- "దేశంలో అంతటా ఒకే విక్రయపు పన్నుచట్టం అమలుపరిచే అధికారం పార్లమెంటుకు ఇవ్వడానికి రాష్ట్రాలు అంగీకరించాలి. దానిని కేంద్ర ప్రభుత్వమే అమలుపరిచి, దానివల్ల లభించే ఆదాయాన్ని రాష్ట్రాలకు పంచిపెట్టాలి. ఆర్థిక అవసరాలకు తగినట్లుగా ఒక సమగ్రమైన పన్నుల పద్ధతి నిర్దేశించడానికి ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించవలసి ఉన్నది"

దినుమతి కంట్రోలు వ్యవస్థ అభివృద్ధిపట్ల హర్షం వెలిబుచ్చుతూ అసోసియేటెడ్ ఛాంబర్సు చేసిన తీర్మానంలో ఇలా ఉన్నది:- "టారిఫ్‌బోర్డు సూచనపై రక్షణకల్పించబడిన పరిశ్రమలకు, విదేశాల కరెన్సీ కొరతి ఫలితంగా రక్షణ కల్పించబడినవాటికి ఉన్న భేదం పాటించడం అవశ్యకం. ఎగుమతిసుంకాలు అధికంగా విధించడం మానకపోతే ఇతర దేశాలు మన సరకులు కొనడం మానుకునే అపాయం ఉన్నది సరకుల గమ్యస్థానాలు నిర్ణయించే పద్ధతిని, కోటాలపద్ధతిని కూడా రద్దుచేయాలి"

ప్లానింగు కమిషన్ తయారుచేసిన పంచవర్ష ప్రణాళిక ముపాయిదా వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉన్నదని చెబుతూ ఛాంబర్సు ఆఫ్ కామర్స్ మరొక తీర్మానంలో ఇలా సూచించినది:

"వ్యక్తిస్వామిక పరిశ్రమలు తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించడానికి అభివృద్ధి కార్యకలాపాలలోను, పెట్టుబడుల సేకరణలోను వాటికి సంపూర్ణమైన స్వాతంత్ర్యముండాలి."

ఇండోనీషియాలో విద్రోహ చర్యలు

సైన్యాన్నివదలి తిరుగుబాటు దార్లతో అనేకమంది చేరిక

జకార్తా, డిసెంబరు 10: ఇండోనీషియన్ సైన్యాలమ్యా, ఈ సైన్యాన్ని విడిచి, విద్రోహులుగా ప్రకటింపబడిన ముస్లిం తిరుగుబాటుదార్లతో చేరుదామనిపోయిన, కాలు కంపెనీల సైనికులకూ మధ్య జావాలో సంఘర్షణలు జరిగినదాని ఫలితంగా 8 మంది చనిపోయినారు. 85 మంది గాయపడినారు.

మధ్యజావా ప్రాంతీయ సేనాని ఈ తిరుగుబాటు సైనికులను తిరిగి వచ్చి సైన్యంలో చేరవలసిందని ఒక విజ్ఞప్తి చేయగా వారు నిరాకరించిన అనంతరం ఈ సంఘర్షణలు ప్రారంభమయినాయి.

అనంతరం ప్రభుత్వ సైన్యాలు ఈ తిరుగుబాటుదార్లలో 2½ కంపెనీల సైనికుల్ని కూడూస్‌లో చుట్టుముట్టి, వారు పారిపోదామని ప్రయత్నించగా అందులో 22 మందిని చంపి, 69మందిని ఖైదీలుగా పట్టుకొన్నారు. మిగాలాంగ్ అనేచోట చేరిన 1½ కంపెనీల సైన్యాన్ని చుట్టుముట్టి దాడిచేసి ప్రయత్నం భగ్నమైంది కాని ప్రభుత్వసైన్యాలు వారిని తిరిగి కొట్టివేసి సందర్భంలో 12 మంది చనిపోయారు; 85 మంది గాయపడ్డారు.

ఈ నాల్గు కంపెనీల సైనికులున్నూ శుక్రవారంనాడు సైన్యాన్ని వదిలిపోయారు. ప్రభుత్వంవారిచే నిషేధింపబడిన 'దారుల్ ఇస్లాం' విద్రోహుల్లో చేరాలన్న ఆలోచనతో వీరిపని చేశారు.

తటస్థదేశాల ప్రతినిధుల సింహాసనంపై సమితి ప్రతినిధుల ఆక్షేపణ

యుద్ధరంగంలో తిరిగి స్తబ్దత

టోకియో, డిసెంబరు 11 యుద్ధవిరమణ సంధి చర్యలకు తటస్థదేశాల ప్రతినిధులను నియమించడానికి కమ్యూనిస్టులు చేసిన ప్రతిపాదనపట్ల తమకు ఎన్నో ఆక్షేపణలు ఉన్నవని సమితిప్రతినిధులు ఈ రోజున వారితో చెప్పారు

మరొకవంక యుద్ధఖైదీల మార్పు విషయంపై వెంటనే చర్చ ప్రారంభించడానికి కమ్యూనిస్టు ప్రతినిధులు అంగీకరించారు

యుద్ధ విరమణసంధి అమలుపరిచే మార్గాలు అన్వేషిస్తున్న ఉపసంఘం మూడిరగా ఈ విషయం పరిశీలించడానికి మరొక ఉపసంఘం నియమించడానికి ఉభయపక్షాల ప్రతినిధులు అంగీకరించారు. ఈ ఉపసంఘం నేటి అపరాహ్ణమై, యుద్ధవిరమణసంధి జరిగే పక్షంలో యుద్ధ ఖైదీలను మార్పు కొనడంపై చర్చ ప్రారంభిస్తుంది.

అంతికుముందు సమితియుద్ధ విమానం ఒకటి కేపాంగు తటస్థ ప్రాంతంపై బాడిచేసి బాంబులు వేసినదని కమ్యూనిస్టులు ఆరోపించారు. నేటి ఉదయం కేపాంగు చర్చించిన సమితి పరిశోధకులు కేపాంగుకు సమీపంగాఉన్న పాన్‌ముంజాన్ వద్ద ఒక యుద్ధ విమానం బాడి చేసినట్లు అంగీకరించారు అయితే ఆ విమానం ఏ దేశానికి చెందినది తెలుసుకొనవలసి ఉన్నదనికూడా వారు చెప్పారు.

యుద్ధ ఖైదీలమార్పు సమస్య పరిశీలించే ఉపసంఘంలో కమ్యూనిస్టుల ప్రతినిధిగా ఉత్తర కొరియా సైన్యాధిపతి మేజర్ జనరల్ రిసాంగ్ చో, సమితి ప్రతినిధి రియర్ అడ్మిరల్ యూస్టేస్ ఇ. లిబ్బీ సభ్యులు.

తటస్థ దేశాల పరిశీలకులను నియమించడానికి సమితి ప్రతినిధులు అంగీకరించక పోతే యుద్ధ విరమణసంధి జరుగదని పెకింగు రేడియో ఈరోజున హెచ్చరించినది సంయుక్త పర్యవేక్షక దళాలు నియమించాలని సమితిప్రతినిధులు, తమప్రతిపాదనకు సమాధానం చెప్పకపోతే ఇతర విషయాలపై చర్చించమని కమ్యూనిస్టు ప్రతినిధులు ఇంతవరకు చెబుతున్నారు.

యుద్ధరంగంలో ఎక్కడా ఈ రోజున సంఘర్షణలు జరుగలేదు.

అమెరికన్ అధికార చర్యలు

వాషింగ్టన్, డిసెంబరు 10: ప్రెసిడెంట్ ట్రూమన్ ఈవేళ ఉన్నతి సైనిక రాజకీయోద్యోగులతో కొరియా విషయమై చర్చించారనీ, అయితే 'విధాన సంబంధమయిన నిర్ణయాలు' ఏవీ జరగలేదనీ వైట్‌హౌస్ నేడు ప్రకటించింది

టర్కీకి రష్యా రెండవ హెచ్చరిక

సమాధాన మివ్వదలచలేదని విదేశాంగ మంత్రి ప్రకటన

లండన్, డిసెంబరు 10: టర్కీ విదేశాంగ మంత్రి పాడ్‌పోప్రులు నేడు టర్కీ అట్లాంటిక్ మండలంలో చేరడాన్ని గూర్చి రష్యా తెల్పిన రెండవ అధిక్షేపణకు జవాబును పంపదలచుకోవడం లేదని జాతీయశాసన సభకు తెలియ చెప్పారు. అంకారా మాస్కోల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలవల్ల కర్జేగ్రహణంఏమీ లేదన్న అభిప్రాయాన్ని ఆయన ఈసందర్భంలో వెల్లడించారు.

చైనాకు భారత వైజ్ఞానిక రాయబారము

న్యూఢిల్లీ, డిసెంబరు 10: ఎన్నికలు పూర్తి అయిన తరువాత, రాబోవు వసంత ఋతువులో చైనాకు భారత వైజ్ఞానిక రాయబార వర్గం వెళ్లుతుందని తెలుస్తున్నది. చైనీస్ ప్రభుత్వ ఆహ్వానంపై భారతి ప్రభుత్వంవారు ఈ రాయబారవర్గాన్ని పంపుతున్నారు.

నూతన భారత విమానబలాధిపతి

న్యూఢిల్లీ, డిసెంబరు 10: ఏర్ మార్షల్ జి. ఇ గిబ్స్ నేటి ఉదయం భారత విమానబల సర్వసేనాని పదవిని స్వీకరించారు.

పదవీస్వీకరణకు ముందు ఆయన స్థానిక వైమానికదళ స్థావరాన్ని పరిశీలించారు. కాక్పిట్ పీడర్ దివాకర్ ఆధ్వర్యాన సైనికవందనం సమర్పించబడ్డది.

సూయజ్ ప్రాంతంలో బ్రిటిష్‌వారి చర్యలపై సమితికి ఈజిప్టునివేదన

పారిస్, డిసెంబరు 11: గతశనివారంనాడు సూయెజ్ కాల్వ ప్రాంతంలో బ్రిటన్ గైకొన్న చర్యను సమితిలో ఆక్షేపించ ఈజిప్టన్ ప్రభుత్వం నిశ్చయించింది. ఈ ఆక్షేపణ పత్రాన్ని సమితి సర్వసభ్యసమావేశంలో ప్రతినిధులకు పంచిపెట్టెదరని ఈజిప్టు వైదేశికశాఖమంత్రి తెలిపారు

ఈ ఆక్షేపణను కార్యక్రమ పట్టికలో చేర్చాలని తాను కోరవలచడంలేదని ఆయన అన్నారు. ఈజిప్టు విదేశాంగ మంత్రి నేడు సమితి కార్యదర్శి ట్రిగ్వీలైతో సంభాషించారు.

ఒక కొత్తరోడ్డును నిర్మించడానికి గాను సూయజ్ కాల్వప్రాంతంలో బ్రిటిషు సేనలు ఈజిప్టన్ యిండ్లను నేలమట్టంచేశాయని పాత్రికులకు తెలిసివున్నది.

జఫరుల్లాఖాన్ మధ్యవర్తిత్వం

ప్యారిస్, డిసెంబరు 10. బ్రిటన్-ఈజిప్టు తగాదాలలో మధ్యవర్తిత్వం చేసే సూచనను పాకిస్థాన్ విదేశాంగ మంత్రి మహమ్మద్ జఫరుల్లాఖాన్ చేసివుండెను. ఈయన యిచ్చట వున్న బ్రిటిషు ప్రతినిధులను, ఈజిప్టు ప్రతినిధులను కలిసికొని శనివారంనాడు సూయజ్ ప్రాంతంలో జరిగిన సంఘటనల విషయమయి వారి వాదాలను వినదలుస్తున్నాడు. సమితిసభలో పాల్గొంటున్న ఈజిప్టు విదేశాంగమంత్రి నేడు ఫోనులో కెయిరో లండను సందలి ఈజిప్టన్ అధికారులతో సూయజ్ ప్రాంతి పరివర్తనలను గూర్చి చర్చించారు.

బ్రిటిష్ ప్రతినిధి వాఖ్య

లండన్, డిసెంబరు 10. బ్రిటన్‌తో ఈజిప్టు సంబంధాలు తెంచుకొన్నంత మాత్రంచేత సూయజ్ కాలువ ప్రాంతం స్థితిగతులలో వచ్చే మార్పేమీ వుండదని బ్రిటిషు ప్రభుత్వం తాబూకు ఉద్యోగులు చెబుతున్నారు.

ఈజిప్టుతో సంబంధాలు తెగిపోవడం అంటే, సూయజ్ ప్రాంతం సమస్య పరిష్కారం కావడం మరింత కష్టం కావచ్చునని అభిజ్ఞులు భావిస్తున్నారు.

ప్రధాని నహాస్‌పాషా హెచ్చరిక

కైరో, డిసెంబరు 11: "బ్రిటిషు దురాక్రమణ జరుగుతుండగా ఈజిప్టు చూస్తూ కూర్చోదు వారి నిరంకుశత్వానికి అతి తీవ్రఫలితాలు ఉండగలవు" అని ఈజిప్టు ప్రధాని నహాస్ పాషా నేడు మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవ సందర్భంలో రేడియోలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు."

"ఈజిప్టు ప్రజలు నిజమైన సమరాన్ని సాగించాలి. స్వార్థరహితంగా త్యాగంచేయాలనీ, ఎక్కువమంది బాధుకోసం వ్యక్తులు ప్రాణాలు బలి ఇవ్వాలనీ ఇస్లాం బోధిస్తున్నది." అని ఆయన ఉద్బోధించారు.

నిరాయుధీకరణ సంఘస్థాపనకు అగ్రరాజ్య ప్రతినిధుల అంగీకారం

వారిస్ సంప్రతింపుల పర్యవసానంపై సమితి రాజకీయ సంఘానికి నివేదిక సమర్పణ

ప్యారిస్, డిసెంబరు 10: నిరాయుధీకరణకు సంబంధించినవే అంశాలపైప్రాక్పశ్చిమాలకు అంగీకారం ఉన్నది, ఏయే ప్రధాన విషయాలపై విభేదాభిప్రాయాలు ఉన్నది వివరిస్తూ సమితికిసమర్పించే నివేదికను నాలుగు అగ్రరాజ్యాల ప్రతినిధులు ఈ రోజున ఏకగ్రీవంగా ఆమోదించారని జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డాక్టర్ లూయీపాడిల్లా నెర్వో ప్రకటించారు.

పాయుధ బలాలు, ఆయుధాలు తగిలచడానికి, ఆటమిక్ ఆయుధాలు నిషేధించడానికి జరుపవలసిన చర్యలు పరిశీలించే నిమిత్తం ఒక నిరాయుధీకరణ సంఘం నియమించాలనే ప్రతిపాదన కేవు జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘంలో జరుగుతుందని తెలుస్తున్నది. అటి సంఘం నియమించాలనే విషయంపై రష్యా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు దేశాలకు అంగీకారం కుదిరినది. అయితే ఆ సంఘం ఏయే సమస్యలను పరిశీలించాలనే విషయంపై మాత్రం రష్యాకు, తదితర రాజ్యాలకు తీవ్రమైన విభేదాలు ఏర్పడినవి.

సమితి నియమించిన శాశ్వత అగ్రరాజ్యాల నిరాయుధీకరణ ఉపసంఘం సంభాషణల ఫలితంగా ప్రాక్పశ్చిమాల వైఖరి ఈక్రింది విధంగా ఉన్నట్లుగోదరిస్తున్నది.-

(1) ఆటమిక్ ఆయుధాలను వెంటనే నిషేధించాలని సోవియెట్ యూనియన్ కోరుతున్నది. (2) అంతర్జాతీయ కంట్రోలుకు తగిన వ్యవస్థ నెలకొల్పిన తరువాతనే ఆటమిక్ ఆయుధాలను నిషేధించాలని బ్రిటన్, ఫ్రాన్సు అమెరికాలు వాదిస్తున్నవి.

నిరాయుధీకరణ ఉపసంఘం సమర్పించే నివేదిక ఈ విషయంపై ఇక ముందు కొనసాగించే చర్చలకు ప్రాతిపదికగా ఉంటుందని విశ్వసిస్తున్నట్లు కూడా లూయీపాడిల్లా నెర్వో ప్రకటించారు.

అమెరికాలో తిరిగి అణ్వస్త్రాల పరిశీలన

వాషింగ్టన్, డిసెంబరు 10: వచ్చే వసంతఋతువులో తిరిగి అణ్వస్త్ర పరిశీలన ప్రయోగాలు జరుగుతాయని అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు గోర్డన్ డీన్ ప్రకటించారు. అయితే ఇవి ఎక్కడ జరిగేదీ ఆయన చెప్పలేదు.

బ్రిటిషు అణుశక్తి పరిశోధనలను గూర్చి వేసినప్రశ్నలకు ఆయన అంతగా సమాధానం చెప్పలేదు. ఒక ఇంటిలో అణుశక్తి ద్వారా బ్రిటిషు శాస్త్రజ్ఞులు ఉష్ణోగ్రతను చేయడం మెచ్చుకోదగినదే అయినా అందులో గొప్ప విశేషం ఏమీలేదు. విద్యుత్తు అణువుల్లో ఎట్లా నూరుంచనే వుంది అమెరికా వాటి ద్వారా ప్లూటోనియమ్ తయారు చేస్తామనుకుంటున్నది అని ఆయన వెల్లడి చేశారు.

అణ్వస్త్రాలవిషయంలో, అణువిజ్ఞానవిషయంలో రష్యాకన్నా అమెరికా ఎప్పుడు ముందు అడుగు వేస్తూనే వుంది. అమెరికా ఈ విషయంలో వెనుక పడుతుందన్న భయంలేదు. కాలక్రమంలో అమెరికా అణు ప్రయోగశాలా రహస్యాలను, విమానాలను కూడా నిర్మించగలదని గోర్డన్ డీను ఈ సందర్భంలో వెల్లడి చేశారు.

దక్షిణాఫ్రికా జాతిప్రాంతాల చట్టనిరోధానికి మణిలాల్ గాంధి కార్యక్రమం

డర్బన్, డిసెంబరు 10: జాతిప్రాంతాల చట్టానికి విరుద్ధంగా డిసెంబరు 14వ ఆరెంజ్ ఫ్రీస్టేట్‌లో ప్రవేశించదలుస్తున్నట్లు శ్రీ మణిలాల్ గాంధీ ఈ రోజున దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ మలాన్‌కు తెలియపరిచారు. భారతీయులు ఆరెంజ్ ఫ్రీస్టేట్‌లో నివాసం ఏర్పరచుకొనడం నిషిద్ధం. అనుమతి లేకుండా ఆ రాష్ట్రంలో ప్రవేశించడానికికూడా వీలు లేదు.

డిసెంబరు 16వ తేదిని బ్లోమ్‌ఫాంటీన్‌లో జరుగనున్న ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు సమావేశంలో పాల్గొనున్నట్లుకూడా శ్రీ మణిలాల్ గాంధీ దక్షిణాఫ్రికా ప్రధానికి తెలియపరిచారు. జాతి విచక్షణ సిద్ధాంతంపై ఆధారపడిన చట్టాలకు, జాతి ప్రాంతాలచట్టాన్ని ధిక్కరించ మన్నట్లు ఆయన దేశాంగకాళ్ళు, న్యాయశాఖల మంత్రులకుకూడా తెలియపరిచారు

జాతివిచక్షణ కిరపత్రాలు

పారిస్, డిసెంబరు 10. సమితిలోని భారతి ప్రతినిధివర్గం "జాతివిచక్షణ" అనే శీర్షికలో 48 పేజీల సచిత్ర కరపత్రం ఒకటి ప్రచురించి, ఇక్కడి అన్నిదేశాల ప్రతినిధివర్గాలకు అందచేసినది. దక్షిణాఫ్రికాలోని భారతీయుల పరిస్థితిపై ఇండియా సమితికి చేసిన ఫిర్యాదులపై ప్రత్యేక రాజకీయ సంఘంలో జరుగనున్న చర్చలకు ఇది ఉపకరిస్తుంది జాతివిచక్షణ విధానానికి అనుగుణంగా దక్షిణాఫ్రికా చేసిన చట్టాలన్నీ దీనిలో పొందుపరచబడినవి

డా. గ్రాహంతో జఫరుల్లాఖాన్ చర్చలు

ప్యారిస్, డిసెంబరు 10: పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫరుల్లాఖాను నేడు సమితి కాశ్మీరు ప్రతినిధి డాక్టర్ ఫ్రాంక్ గ్రాహామును కలిసికొని కాశ్మీరు సమస్యను గూర్చి 90 నిమిషములు సంభాషించారు. ఈ సంభాషణలలో పాకిస్థాన్ రాయబార వర్గ కార్యదర్శి ప్రవీణుడు మహమ్మద్ అయజ్ కూడా పాల్గొన్నారు.



గంటల పంచాంగం

ఖర సం॥ మార్గశీర్ష శు॥ చతుర్దశి 1951 సం॥ డిసెంబరు 12 బుధవారం బు॥ తదుర్దశి ప 1-4 తో హి 24-0 సర్యోదయం తో 10-10 ల 11-55 వ.—

శు॥ పూర్ణిమ డిసెంబరు 18 శనివారం సు॥ పూర్ణిమ వ 6-31 తో హి ఉ 6-37 సర్యోదయం వ 1-9 ల 2 55 వ.

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు మొదటిసారి ప్రకటించిన ప్రకటన. యుద్ధమును తక్క మరుటంపని కగు ఆ వాడంతు పనిచేయుటకొరకు కలకమర్మకటకమం కెంపె (మహాభారతము)

ఖర సం॥ మార్గశీర్ష శు॥ చతుర్దశి

బుధవారం

ఆర్థికమంత్రి అభిభాషణ

చలామణిలో ఎక్కడా ద్రవ్యరి కన్పించడం లేదు. అయితే ప్రతిఒక్కరూ ద్రవ్యోల్బణ దుష్ఫలితాలనుమాత్రం సుఖవిస్తూనే ఉన్నారు భారతదేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం కావాలంటే, ప్రజల జీవన ప్రమాణం వృద్ధికావాలంటే ద్రవ్యోల్బణ ఫలితంగా ఏర్పడిన పరిస్థితులు పూర్తిగా తొలగిపోవాలి ఇప్పటికి కొలుగు సంవత్సరాలుగా భారతప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి శతవిధాల కృషిచేస్తున్నది. రెండేళ్ళక్రిందట కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖామంత్రిగా వున్న డా॥ మత్తాయ్ ధరల స్థిరీకరణే అప్పటి ప్రధాన సమస్యగా ప్రకటించారు. ఆ ప్పట్నుంచీ ధరల ప్రమాణాన్ని స్థిరపరిచేందుకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏవీ ఫలించలేదు. ఈ సంవత్సరం ఏప్రిల్ వరకూ ధరలు పెరుగుతూనే వచ్చినవి. మొన్న కలకత్తాలో అసోసియేటెడ్ వాణిజ్యమండలి వార్షిక సభలో ప్రసంగిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ గారు దేశ ఆర్థిక పరిస్థితులను సమీక్షిస్తూ క్రిందటి ఏప్రిల్ నుంచీ ధరలుక్రమంగా తగ్గుతూ వస్తున్నట్లు ప్రకటించారు అయితే ఈ తగ్గుదల సామాన్య ప్రజల అనుభవానికి వచ్చేలోపున, ఆహారధాన్యముల సేకరణ ధరను హెచ్చించుటవలన తిరిగి ధరల ప్రమాణం పెరిగిపోయే అవకాశం లేకపోలేదు. ధరలను తగ్గించుటకే ఈ ధాన్యసేకరణ ధరలను పెంచడం జరిగిందని ఆర్థిక మంత్రి ఉద్ఘాటించారు. ఆహార ధాన్యముల ధరను పెంచి ధరల ప్రమాణమును వీరు ఎలాతగ్గించగలరో తెలియదు.

ద్రవ్యోల్బణ ఫలితాలను నిర్మూలించడానికి ప్రభుత్వం తీసుకున్న మరి రెండు చర్యలను గురించి ఆర్థిక మంత్రి కొంచెం దీర్ఘంగా ప్రసంగించారు. ఆ చర్యలను విమర్శించిన వారి వాదమును ఖండించ ప్రయత్నించారు. సాలుసరి ఆదాయ పన్ను నుండి నిర్మాణ కార్యక్రమములకు ఖర్చుచేయుటకు ప్రభుత్వం క్రిందటి ఏప్రిల్‌లో తీర్మానించుకున్నది. అప్పు చేసిగాని, లేక రిజర్వు నిధినుండిగాని ఈనిర్మాణ కార్యక్రమాలకు ఖర్చు చేయు అవకాశం తగ్గేవరకూ భారత ప్రభుత్వానికి ఆదాయం నుంచి ఖర్చు పెట్టడంతప్పనిసరిఅయింది ప్రభుత్వమునకు పెనుకటంతనుల భంగా ఇప్పుడు ఋణాలు లభించడం లేదు. రిజర్వు నిధినుండి నిర్మాణ కార్యక్రమాలకు ఖర్చు చేయ నారంభించిన క్రమంగా రంలో ఈ ద్రవ్యోల్బణ ఫలితాలు పూర్తిగా నిర్మూలనమై ప్రభుత్వం ప్రారంభించిన నిర్మాణ కార్యక్రమాలు కొంతవరకు ఫలోన్ముఖమై ఆర్థిక పరిస్థితి చక్కబడవచ్చును.

ప్రభుత్వ పరపతే దెబ్బ తిన వచ్చును కనుక ఆదాయంనుంచే నిర్మాణ కార్యక్రమాలకు ఖర్చుచేయుట తప్పని సరి అయినది. పన్నులను హెచ్చించి తద్వారా లభించే అధికాదాయమును గాక, ఖర్చులను తగ్గించుకొని అందువల్ల మిగిలగలడబ్బును నిర్మాణ కార్యక్రమాలకు వినియోగించ కలిగిన ద్రవ్యోల్బణంవల్ల ఏర్పడిన పరిస్థితులు కొంతవరకైనా సరిదిద్దారక్షమై ఉండేవి. ప్రభుత్వం అలా చేయలేదు.

ఇక దేశముఖ్ గారు ప్రస్తావించిన రెండవ విషయం బ్యాంకువడ్డీ రేటు హెచ్చింపు స్పెక్యులేటివ్ వ్యాపారాన్ని అరికట్టి, వస్తువుల నిలవఉంచి అధికలాభాలను ఆర్జించ ప్రయత్నిస్తున్న వ్యాపారస్థులకు డబ్బు పుట్టకుండా చేయడమే ఈ బ్యాంకు రేటు హెచ్చింపు లక్ష్యం అని శ్రీ దేశముఖ్ గారు ప్రకటించారు. కాని ఇప్పటికి దాదాపు సంవత్సరంగా "ద్రవ్యమార్కెట్" పరిస్థితులు విసుదించి గ్రామప్రాంతాల్లో కూడా అధికవడ్డీలకు తప్ప డబ్బు లభించడం లేదు.

ఈ పరిస్థితిని ప్రతిబింబించ చేయడానికే తాము వడ్డీ రేటును పెంచుతున్నామని శ్రీ దేశముఖ్ బ్యాంకుపాలు ప్రకటించారు ఈ రేటును పెంచి దాదాపు నెల రోజులైనది. ద్రవ్యలావాదేవీలలో ఒక అనిర్ణయి, చంచల పరిస్థితి ఏర్పడింది. ద్రవ్యోల్బణ ఫలితాలు తగ్గుతున్న సూచనలు ఏమీకన్పించడం లేదు బ్యాంకు రేటు పెంచుట తోనే ప్రభుత్వం తృప్తిపొంది ఫలితాలకొరకు నిరీక్షిస్తున్నట్లు కన్పిస్తున్నది

ద్రవ్యోల్బణ ఫలితాలను తొలగించడానికి అనాదికాలంగా అనుసరింపబడుతున్న మార్గాలు రెండే రెండున్నవి సంప్రజాయబద్ధమైన పద్ధతి చలామణిలోవున్న ద్రవ్యాన్ని తగ్గించడము ఇది భారతదేశంలో ప్రస్తుతం వున్న పరిస్థితులలో సాధ్యంగాదు. చలామణిలో వున్న ద్రవ్యం క్రమంగా చలామణి అయ్యేటట్లుచూడ్డమే భారత ప్రభుత్వం చేయగలిగిన పని. ఈ విషయంలో భారత ప్రభుత్వ కృషి ఇటీవల కొంతవరకుఫలించిందనే చెప్పవచ్చు

ఇంకా రెండవమార్గం వాడుక వస్తువుల వుత్పత్తిని పెంచి ప్రజావసరములకు తగినంతగా వస్తువులను లభించ చేయడం పారిశ్రామిక వస్తువుల విషయంలోగానీ, ఆహార ధాన్యముల విషయంలోగానీ ప్రభుత్వం అధికోత్పత్తిని సాధించలేకుండా వుంది. వ్యవసాయోత్పత్తి విషయంలో ప్రభుత్వ సహాయాభివృద్ధి కార్యక్రమంవల్ల ప్రాప్తించిన లాభాలకంటే, అతివృష్టి, అనావృష్టివల్ల కలిగిన నష్టాలే హెచ్చుగా వున్నవని ఆర్థికమంత్రి వివరించారు ఈ పరిస్థితులలో ఆహార ధాన్యం ధరలు పెరగడం తథ్యం. ఈ పెరుగుదల విపరీతంగా ఉండకుండా చేయడానికే కావచ్చు ప్రభుత్వం ఇటీవల ధాన్యం ధరలను పెంచింది.

ద్రవ్యోల్బణ ఫలితాలను నిర్మూలించే వుద్దేశ్యంతోనే కావచ్చు ప్రభుత్వం ప్రావిడెంటు ఫండు ఏర్పాటును నిర్బంధం చేసింది. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల ఫలితాలు అనుభవానికి వచ్చేందుకు మరికొంత కాలం పట్టవచ్చును. ఈలోపున అంతర్జాతీయ పరిస్థితులు విషమించకుండావుంటే మరొక సంవత్సరంలో ఈ ద్రవ్యోల్బణ ఫలితాలు నిర్మూలనమై ప్రభుత్వం ప్రారంభించిన నిర్మాణ కార్యక్రమాలు కొంతవరకు ఫలోన్ముఖమై ఆర్థిక పరిస్థితి చక్కబడవచ్చును.

మౌంట్‌బాటన్ దౌత్యం .... (70)

అలెన్ కాంబెల్ జాన్సన్

సంస్థానాల విలీనీకరణ కార్యక్రమం

గవర్నమెంటు భవనం, న్యూఢిల్లీ, 4, మే, 1948, మంగళవారం :

నేను, వి. పి. మీనన్, మౌంటు బాటన్ కలుసుకొని ఆ మాట యీ మాట మాట్లాడుతుంటూ వుండగా, అందరి మనస్సులు ఒక్కసారి సంస్థానాల సమీకరణ, విలీనీకరణం, విలీనీకరణపోయినవి. ఈ ఉద్యమాన్ని ఒరిస్సాలో పటేల్ ప్రారంభించి, తక్కిన కార్యభారాన్నంతా వి. పి. మీద వదలించేశారు. వి. పి. ఆ మేయమయిన శక్తిసామర్థ్యాలను ప్రదర్శిస్తూ పటేల్ పెట్టిన ఒరవడిలో ఈ మహాకార్యాన్ని చాలావరకు సాధించాడు. ఇక యీ విషయంలో ఏమీచేయ నవసరం లేదంతగా ఈ ఉద్యమం ఫలవంతం అయింది.

ఏప్రిల్ 22 వ తేదీనాడు యీ సంస్థానాల సమ్మేళనాల్లో కల్లా పెద్దదిగా పేర్కొనదగిన కూలబాజ్య సమ్మేళనం సుప్రతిష్ఠితం అవడమే కాక, ఒప్పందమీద సంతకాలుకూడా జరిగాయి. ఈ సమ్మేళనంలో గ్వాలియర్, ఇందూరు కూలవ సంస్థానాల కాలూరు భూభాగాలన్నీ ఒకటిగా కూర్చబడ్డాయి. పై కాల్యం 47 వేల చ. మైళ్లు, జనాభా 70 లక్షలుకు పైబడివుంటుంది. దీనికి రాజప్రముఖుడు ఎంపికచేయ అన్నదికొంచెం కష్టమైంది. ఆఖరికి ఆపదాన్ని గ్వాలియర్ రాజుకు ఇచ్చారు. ఆయన తియస్సు 21 సం రాల అయినా ఈసమ్మేళనం లోపలికి ఆ యా రాజులు కాలిపి, ఆయన్నే ఈపదవికి ఎంచుకున్నారు. రాజు ప్రముఖుడు ఎంచుకోవడం కష్టమైతే, తమ సమ్మేళనానికి రాజధానిని నిర్ణయించడం కష్టతరమైపోయింది. చివరికి ఒక రాజీమార్గాన్ని పంథించి ఈ సమస్యను పరిష్కరించారు. గ్వాలియర్ కీలకాలం రాజధాని ఇందూరు కు వెనకాలం రాజధాని, ఈ విధంగా ఈ విషయం పైసలయి పోయింది భోపాల్ నవాబు గూడా మాల్వా యూనియన్‌లో చేరతానన్నాడుగాని ప్రభుత్వంతో పయోధ్య కుదుర్చుకోడానికి తిలపట్లు చాలా పట్టాడు. తన సంస్థానంలో భాగ్యతాయుతి ప్రభుత్వాన్ని కొనిపోల్పుతానని కొత్తవాదాన్ని లేవదీశాడు.

ఇవ్వాళ్ల ఇంగోరకమైన సంస్థానాల సమ్మేళనం కొనసాగి వచ్చింది. కచ్ సంస్థానపు వుండే, దాన్ని ఏ సంస్థానాల సమ్మేళనంలోనూ చేర్చకుండా, భారత ప్రభుత్వపు తన క్రిందకు తెచ్చుకొంది. కచ్‌కు సైనికంగా వున్న ప్రాముఖ్యం ఆపారమయింది. అందువల్లనే ప్రభుత్వం దీని విషయమై ఇట్లా వ్యవహరించి వుంటుంది ఇదికాక ఈ విలీనీకరణం మరొకవిధంగా గూడా పడిచింది. దక్కన్ సంస్థానాలు, సౌరాష్ట్ర సంస్థానాలు, ఒక్కొక్కటి పైచిలుకు ప్రత్యేకం ప్రత్యేకంగా ఒప్పందాలు చేసుకొని భారతరాష్ట్రంలో మిళితమైపోయినవి తూర్పు పంజాబు సంస్థానాలు కొన్ని ఆ ప్రక్కన రాష్ట్రాలలో ఇట్టి ఒప్పందాలే చేసుకొని మామూలు రాష్ట్రాలుగావాటితో కలిసిపోయినవి. ఈ విధంగా జరిగిన సమ్మేళనాలన్నింటిలోను పేర్కొనదగింది. సౌరాష్ట్ర సమ్మేళనం. ఇది పెద్దదవడానికి పెద్దవడమే కాకుండా, స్వయంపోషకము, స్వయంప్రతిపత్తిగల అయిన సమ్మేళనం కూడాను. దాదాపు 217 రకిపాక్ సంస్థానాలు కలిస్తేనేగాని ఇది ఏర్పడలేదు. నవనగర్ జామ్ సాహెబ్ సంతోషంగా ఈ మార్పుకు అంగీకరించడమేగాక, రాజప్రముఖ్‌గా గూడా ఎన్నికయినారు. అదికాక భారత రాజకీయాలలో ప్రముఖ పాత్రను నిర్వహించగలవని గూడా వాగ్దానం చేశారు. ఈ అన్ని సమ్మేళనాల్లోను భాగ్యతాయుతి ప్రభుత్వాలు పని చేస్తున్నాయి.

కేవలం ఇంకా విస్తృతమైన సంస్థానాల సమ్మేళనం జరుగబోతున్నది. అది సిక్కు సంస్థానాలకు సంబంధించింది. ఒప్పందం అన్నీ అన్నీ పూర్తిఅయి సంతకాలు జరగడమే తరువాయిగా వుంది. దీన్ని ఏర్పాటు చేయడంలో వ్యవహారం అంతా పాటియాలారాజు పైఖరిమీద ఆధారపడి వుండిపోయింది. ఆ యన శేషం డా ఈ యూనియన్ అంటూ ఏర్పడ్డమే కష్టమైపోయేది. అయితే, ఇప్పుడు ఆయన ఈ యూనియన్‌లో చేరడానికి అంగీకరించినట్లు వి. పి. ఇవ్వాళ్ల మా తో మాట్లాడుతూ అన్నాడు. ఆచేరడానికి ఒక షరతు గూడా పాటియాలా విధించాడు. తనకు, తన సంస్థానానికి ఇందులో ప్రాముఖ్యం లభించాలి. అదీ ఆయన కోరిక. అంటే తాను దీనికి రాజప్రముఖ్‌గా వుండాలని ఆయన కోరుకున్నాడన్నమాట. ఆకోర్కె మంజూరు అయింది. కపూర్తలా ఆయనకు కాపటగావుంటూడు. ఈ విధంగా ఈ సమ్మేళనాన్ని సాధించడం వి. పి. కొఘన విజయం అని అనకతప్పదు. అదీ కాక ఇందులో ఇంకో విశేషం గూడా వుంది. తూర్పు పంజాబునుంచి సిక్కు సంస్థానాధిపతులకు నిరూపించి చెప్పినప్పుడు, ఇంతకటి మార్పులు ఇంతకటి అనతికాలంలో జరుగుతాయని, ఇట్టి మార్పులకు ఇంత తేలిగ్గా సంస్థానాధిపతులు అంగీకరిస్తారని తాను అనుకొని వుండలేదని మౌంట్‌బాటన్ ఈ మాటల సందర్భంలో అన్నారు. దీనితోపాటు పర్ అర్చిబాల్డు సై ఈ సంస్థానాల సమస్యను పటేల్ పరిష్కరించిన పద్ధతిని గూర్చి వెల్లడించిన అభిప్రాయాన్ని గూడా ఆయన బహిరంగం చేశారు. ఈ సంస్థానాలసమస్య ఎంతటి తీవ్రమైనదో బయటికి తేలాలకు తెలియకపోవడంవల్ల, పటేల్ సాధించిన విజయంయొక్క అర్థం బాటికి అర్థం కాకుండా పోతున్నదని పర్ సై అభిప్రాయం బ్రిటిష్ పాలకులే, ఈ సమస్యవారి రోజుల్లో, కాంగ్రెసును ఎదుర్కొనడం సమస్యకన్నా, ముస్లిం లీగు సహకారం పరిష్కరించడం సమస్యకన్నా, సిక్కు వాయకులను అదుపులో వుంచడం సమస్యకన్నా, కష్టతరంగాను, ప్రమాద భూయిష్ఠంగానూ తోస్తూ వచ్చింది. అట్టి సందర్భంలో 1947 ఆగస్టు 15 వ తేదీనాడు ఇండియాకు స్వాతంత్ర్యం ప్రసాదించిన సందర్భంలో ఈ అన్ని సంస్థానాలలో ఏ ఒక్క సంస్థానాన్ని పట్టాలికి తేలా వగ్గాలు తుంటోయాయి అని అయిన భయపడి పోయినాడు. ఇక వీరితో ఈవిధంగా స్నేహపూర్వకమైన సమాధానం కుదురుతుందని అనుకోనే పాటకాలేదు అయినకు కన్పించలేదు. మరి ఇప్పుడు 1948 మే నాటికి ఈ సంస్థానాల సమస్యను పరిష్కరించిన విధంగా పరిష్కరించడానికి ఇంకొకరికి తేలిక తరంకాలం అన్నట్టి పుండేదని పైకి ఖచ్చితంగా భావిస్తున్నాడు. భారత దేశ చరిత్రలో పటేల్ సాధించిన ఈ విజయఘట్టం అద్భుతంలాగా నిలిచిపోగలదని ఆయన మౌంట్‌బాటన్‌తో అన్నారు.

ఈ సంస్థానాల వైఖరిలో ఈ అల్పకాలంలోను ఎంత మార్పువచ్చింది పరిస్థితులు పూర్వంకన్నా, ఇప్పుడు ఏవిధంగా మారిపోయాయో, చూపాలంటే అందుకు ముఖ్యమైన ఉదాహరణ ధోల్పూరు భృత్యాంశం. దీనిపు అగస్టులోనే గనుక, చేరికనుమించి, విలీనీకరణమునుగూర్చి ప్రస్తావిస్తే, అందుకు అనుమతించేస్థితిలో కాదుకదా, ఆ ప్రస్తావనను వినేస్థితిలోకూడా ధోల్పూరు మహారాజు లేదు ఇప్పుడు ఒక సంవత్సరం తిరిగి వచ్చేటప్పటికల్లా, అయవసేస్వయంగా ఈ విలీనీకరణానికి అంగీకరించడమే గాక, మత్స్య రాజ్య సమ్మేళనానికి రాజప్రముఖ్‌గాగూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

రాష్ట్రనిర్మాణంవిషయమై ప్రభుత్వ విధానం త్వరలో ప్రకటించండి

డా॥ రాజేంద్ర ప్రసాద్, పండిట్ నెహ్రూ గార్లకు స్వామీ సీతారాం తంతి విజ్ఞప్తి

గుంటూరు, డిసెంబర్ 11 : ఆంధ్రరాష్ట్రనిర్మాణం విషయమై భారత ప్రభుత్వవిధాన మేమిటో త్వరలో ప్రకటించాలని అర్థిస్తూ స్వామీ సీతారాంగారు, భారత రిపబ్లిక్ అధ్యక్షులైన డా. రాజేంద్రప్రసాద్ గారికి, ప్రధానమంత్రి పండిట్ నెహ్రూగారికి తంతిపంపించారు.

స్వామీపంపిన తంతిలో యిలా ఉన్నది :

"ఆంధ్రరాష్ట్ర నిర్మాణం కోసం మేము చేసిన తపస్సుచాలించి 82 రోజులైంది. సులభపరిష్కార పద్ధతిని యీ సమస్యను పాశవికంగా యోచించి, న్యాయబద్ధమైన నిర్ణయానికి రావడానికి, కొద్దిసేపంత వ్యవధి లభించినది. రాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన ప్రాథమిక పరతులు చాలావరకు నెరవేర్చబడినాయి. కనుక, ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయమై ప్రభుత్వ విధానమేమిటో యే లేదీనుండీ రాష్ట్రం అసులలోకి వస్తుందో, మధ్యవర్తి సంఘంలోనూ, పరిహార్దు నిర్ణయసంఘంలో సభ్యులెవరో, త్వరలో ప్రకటించండి. ఆంధ్ర రాష్ట్రనిర్మాణం, యావన్మంది భారతీయులకు ముఖ్యంగా ఆంధ్రులకు, ఆనంద కలించగల ప్రజాస్వామిక పద్ధతి ఆంధ్రరాష్ట్ర నిర్మాణంగురించి వెంటనే ప్రకటనచేస్తే, ఔదార్యపరంగా ఉంటుంది. అనుకూల వాతావరణ యేర్పడుటకు సహాయకారి అవుతుంది. ప్రభుత్వ సంకల్పాన్ని గురించి, తంతిద్వారా మీ సమాధానానికి నిరీక్షిస్తున్నాను."

స్వామీ సీతారాం యు. పి. ఐ. విలేకరితో సంభాషిస్తూ, ఆంధ్ర విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సభలో రాజకుమారి అమృతకౌర్ ప్రసంగమును బట్టి, ఆంధ్రరాష్ట్రం విషయమై కేంద్ర ప్రభుత్వం యేదో చర్యతీసుకో వచ్చునని ఆశలు చిగురిస్తున్నవని అన్నారు.

రాజకుమారి అమృతకౌర్ తమ ప్రసంగంలో "త్వరలో ఆంధ్రులపై గూడా కొన్ని కొత్తబాధ్యతలు పడనున్నాయి ఆంధ్రప్రజలు మీరంతా ఎకాగ్రదీక్షతో, మీ నూతనరాష్ట్రానికి సేవచేయండి." అని అన్నారు.

సూనెను శుద్ధిచేసే కర్మాగార స్థాపన

భారతప్రభుత్వంతో కాల్‌టెక్స్ ప్రతినిధి రాయబారాలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 10 : కాల్‌టెక్స్ ప్రతినిధి యొక్కడికి వచ్చి భారతదేశంలో మరొక నూనె శుద్ధి కర్మాగార స్థాపన విషయమై ప్రభుత్వం వారితో రాయబారాలు ప్రారంభించారు. ఇది మూడవ కర్మాగారమై వుంటుంది బహుశః దీనిని మద్రాసులో స్థాపిస్తారు. బర్మా షెల్‌తో జరుగుతున్న రాయబారాలు ఒకటి రెండురోజుల్లో ముగుస్తవని అనుకుంటున్నారు.

విజయనగరం కాంగ్రెసు అభ్యర్థి

బలవర్పడానికి పట్టణ హరిజనుల యోచన

విజయనగరం, డిసెంబరు 9. పట్టణ హరిజన కార్యకర్తలు యిటీవల ఎ. ఆర్. మూర్తిగారి అధ్యక్షతన సమావేశమై, రాష్ట్రశాసనసభ విజయనగరం రిజర్వుడు స్థానానికి పోటీ చేస్తున్న అభ్యర్థులు జనవరిలో ఎవరిని బలపర్చాలన్న విషయంపై సమాలోచనలు జరిపారు. జి. ఎ. స్వామినాథం మాట్లాడుతూ, జాతీయోద్యమ దృష్ట్యా కాంగ్రెసు అభ్యర్థికే పై పలుసారులో ఎన్నుకోదగ్గ అభ్యర్థి అని అతనికి విద్యా యోగ్యతలు గలవని చెప్పారు. ఏ అభ్యర్థి తగినవాడో నిర్ణయం చేసే బాధ్యత మూర్తిగారికే వదలివేయడానికి ఆయన నిర్ణయించిన అభ్యర్థిని బలపరుచుటకు కార్యకర్తలు తీర్మానించుకొన్నారు.

ఎన్నికల రోజువారీ ఫలితాలు

	కాంగ్రెస్	సోషలిస్టు	ప్రజాపార్టీ	జనసంఘం	కమ్యూనిస్టు	కృషికార్	షెడ్యూల్డ్ కాస్ట్ ఫెడరేషన్	స్వతంత్ర	కిసాన్ పార్టీ	ఇతరులు	మొత్తం
పార్లమెంటు											
ప్రజా ప్రతినిధుల సభ	8							3			11
రాష్ట్రశాసన సభలు											
మద్రాసు	3	1				3		1			7
హైద్రాబాద్	4										4
మైసూరు	3										3
ఒరిస్సా	5										5
మధ్యప్రదేశ్	3							4			7
ఉత్తరప్రదేశ్											
వింధ్యప్రదేశ్											
హిమాచల్ ప్రదేశ్	22						1	7			31
బొంబాయి	2										2
బీహారు	1										1
అస్సాం	2								1		3
బి. కింకార్	1										1
కూర్గు											
ఢిల్లీ								1			1
మధ్యభారత్											
వింధ్యా											1
పెప్సూ											
పంజాబ్	1										1
రాజస్థాన్	6										6
సౌరాష్ట్ర	3	2									5
తిరువాన్కూర్, కొచిన్	4	1									5
మొత్తం	61	4	1	1		3	1	15	1		94

అఖిల జర్మన్ ఎన్నికల నిర్వహణావకాశం

సమితి ప్రత్యేక సంఘ సమావేశానికి వోయిదా

పారిస్, డిసెంబరు 10 : జర్మన్‌లో అంతటా ఎన్నికలు జరిపే అవకాశాలు పరిశీలిస్తున్న బహుళరాజ్య సమితి ప్రత్యేక సంఘ సమావేశానికి రేపు ఉదయం వరకు వాయిదా పడింది. తమ్ము వాదనను నిపేదించడానికి తగినంత వ్యవధి లేక పోయినదని తూర్పుజర్మనీ ప్రతినిధులు సూచించిన కారణంచేత సమావేశానికి వాయిదా చేయడమైనది

తూర్పు జర్మనీ ప్రతినిధులు నిన్న పారిస్ చేరుకొన్నారు. పశ్చిమ జర్మనీ ప్రతినిధులు శనివారం-నాడు ప్రత్యేక సంఘ సమావేశంలో పాల్గొన్నారు.

జర్మనీలో అంతటా నిష్పాక్షికమైన రహస్య ఎన్నికలు జరిపే అవకాశాలు పరిశీలించే నిమిత్తం ఒక సంఘాన్ని నియమించాలని కోరుతూ మూడు పశ్చిమ అగ్రరాజ్యాలు ఒక తీర్మానం ప్రతిపాదించినవి. ఆ తీర్మానంపై జరుగుతున్న చర్చలలో పాల్గొనడానికి ప్రతినిధులను పంపమని సమితి శాశ్వతాలిక రాజకీయ సంఘం తూర్పు పశ్చిమజర్మనీలను ఆహ్వానించినది. తూర్పు జర్మనీ నుండి బహిష్కరించబడిన క్రిస్టియన్ డెమొక్రాట్ రాజకీయ పత్రి డాక్టర్ జె. వి. గ్రాడిల్ పశ్చిమ జర్మనీ ప్రతినిధివర్గ సభ్యుడుగా నియుక్తుడైనాడు.

సర్దార్ పణిక్కర్

ప్యారిస్, డిసెంబరు 10. సమితిలో భారత ప్రతినిధియైన సర్దార్ పణిక్కర్ (కమ్యూనిస్టు వైనాలో భారత రాయబారి) డిసెంబరు 14వ యిరువటి నుండి లండను బయల్దేరుతారని తెలుస్తున్నది అక్కడి నుండి న్యూఢిల్లీ మీదుగా పేకింగు వెళ్లుతారు.

శ్రీ బి. ఎన్. రావు

పారిస్, డిసెంబరు 10 : శ్రీ బి. ఎన్. రావుగారు భద్రతా ప్రారంభంలో సోవియటందలి అంతర్జాతీయ న్యాయస్థానంలో న్యాయమూర్తి పదవి స్వీకరిస్తారు. అంతవరకు సమితి యందు భారత రాయబార వర్గానికి అధ్యక్షుడుగా వుంటారు.

గోపాలన్ విడుదల ఉత్తర్వుపై అప్పీలు

రాష్ట్రప్రభుత్వానికి అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 10 : కమ్యూనిస్టు డెటెన్యూ శ్రీ ఎ. కె. గోపాలన్‌ను విడుదలచేస్తూ మార్చి 19 వ తేదీని మద్రాసు హైకోర్టు తీర్పు చెప్పినది. ఆ తీర్పుపై అప్పీలు చేయడానికి ప్రత్యేకానుమతి ఇవ్వమని కోరుతూ మద్రాసుప్రభుత్వం పెట్టుకొన్న దరఖాస్తును సుప్రీంకోర్టు యీ రోజున నిరాకరించినది.

ఆ కేసువివరాలు ఇవి : మద్రాసు ప్రభుత్వం శ్రీ ఎ. కె. గోపాలన్‌ను డెటెన్యూగా నిర్బంధంలో ఉంచినది. నిర్బంధ కాలపరిమితి డెటెన్షన్ ఉత్తర్వులో పేర్కొనలేదన్న కారణంపై ఆయనను విడుదలచేయమని హేబియస్ 22-వ మద్రాసు హైకోర్టు ఉత్తర్వు చేసినది. కాని అదేరోజున మద్రాసు ప్రభుత్వంఆయనను తిరిగి అరెస్టుచేసినది. హైకోర్టుఉత్తర్వు ధిక్కరించే నిమిత్తం రాష్ట్రప్రభుత్వం ఆయనను తిరిగి అరెస్టుచేసినదన్న కారణంపై హైకోర్టు ఆయనను విడుదలచేయమని తిరిగి ఉత్తర్వుచేసినది.

డి. ఎ. సర్వేమూర్తి

బొంబాయి, డిసెంబరు 9: బొంబాయి ప్రాంత జనరల్ కమాండింగ్ ఆఫీసరు మేజర్ జనరల్ డి. ఎ. సర్వేగారు చేటి హాయంకాలం మృతి చెందారు. ఆయన వయస్సు 44 సం. లు. భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పర్షియా పార్లమెంటులో తీవ్రపోరాటం

సైనికుల కాపలాతో ప్రధాని పలాయనం

టెహరాన్, డిసెంబరు 11 : పెద్ద పర్షియా పార్లమెంటు సూచనపై సమస్య మీద చర్చ జరిపి వస్తుండు, చర్చ విసుమించి తీవ్రపోరాటంలోకి దిగింది. మరి వ్యవహారం అదుపు తప్పేటప్పటికి స్పీకర్ సైనికులకోసం టెలిఫోన్ చేయవలసి వచ్చింది. ఈ దౌర్జన్యం జారి నుంచి ప్రధాని మొహాదక్ ఒక పక్క పాకిలికుండా సైనిక కాపలాతో తప్పించుకుని పోయినారు.

లోపల ఈ సందర్భంగా జరుగుతుండగా, పార్లమెంటు భవనాలకు చెలువల జనం గుంపులు అత్యంత ఉద్రేకంగా చిందులు తొక్కుతున్నారు. పార్లమెంటులోకి జొరబడి, పత్రికలను ముక్కలు ముక్కలుగా చీల్చి వేస్తామని ఆర్భాటం చేస్తున్నారు. పోలీసులు, సైనికులు మరతుపాటలతో, అడ్డుగోడల వెనక, నిలిచి కాపలా కాస్తున్నారు.

టెహరాన్‌లో భారత రాయబారి

టెహరాన్, డిసెంబరు 9 : పర్షియాలో భారత రాయబారిగా నియమింపబడ్డ డా. కారాదర్ వేదికక్కడకు వచ్చారు. భారత ప్రతినిధి కపూర్ సింగ్ రాయబారి ఖుల్నా ఖర్ అలీఖాన్ మొదలైన వారు స్వాగతి మిచ్చారు. కేవలం మర్యాదకోసమే వచ్చారు. ఆ పేక్షులు ఈ గోత్రకర్తలన్నందున అందరికీ ఈ ప్రవరము (వర్గము)నందు ప్రముఖస్థానములభించుటే అసంభవము. తరిమ్మో గోత్రకర్తల పేరట గోత్రములు చెప్పబడును.

ప్రవరము లన్నింటికీ ఆ ప్రవరకులు ఏ ఋషిగణమునకు చెందినవారో ఆ ఋషిగణమునకు చెందిన ఉంటారో (ఆ సప్తర్షులలోని) ఆ ఋషియే ఆ ప్రవరమునకు ప్రధాని. ఇది తప్పనిసరి. ఋషులకొలమునుండి పర ప్రధాయమునూ వచ్చుచున్నవి.

భృగుగణమునకు 7, ఆంగీరస గణమునకు 19, విశ్వామిత్రునకు 12, వసిష్ఠునకు 4, కశ్యపునకు 4, అత్రికి 2, అగస్త్యునకు 1, మొత్తం 49 ప్రవరములు చెందియున్నవి. అయా గోత్రీయ ప్రవరము లన్నింటికి అయా ప్రధాన ఋషులే ప్రధానులు.

హారీత గోత్రులు ఆంగీరస గణమునకు చెందినవారు. అందువల్ల హారీత గోత్ర ప్రవరములో తప్పక ఆంగీరసుడే ప్రధానస్థానము. మూడు ఆయన పేరు చెప్పినట్ల విధి.

సుంటూరు సంగిపురపు వలవతిశర్మ

సంపాదకునకు లేఖలు

హారితస గోత్రీకులప్రవరం

ఆర్యా, అక్టోబరు 24 వ తేదీ ఆంధ్రపత్రిక సంపాదకీయలేఖలో హారితస గోత్రీకుల ప్రవరమునూర్చి ఒకరు అడిగిన ప్రశ్నకు జవాబు: బ్రాహ్మణమహీమూదిశ్చ ప్రవర నిర్ణయరూపణమ్ (21 వ. 16 పం.) అజిరోగణః॥ అథాత్రీ రాత్రిర్విధాః॥ (1) గౌతమాంగిరసాః (2) భారద్వాజాంగిరసాః (3) శేషలాంగిరసాః ఇతి కేవలాంగిరసాష్టౌ; త్రిప్రవారీతాం జ్యాత్రింశదధికాః॥ ఏతే సాంప్రతం ప్రవరా ఏకవింశత్యధికాః॥ ఏతే సాంప్రతం అష్టాదశాధికాః॥ ఇత్యంగిరసగణః॥ అస్మిన్నగణేచతుర్భిస్త్రాత్రింశన్మ్ వయః॥ 24 వే. ఆంగిరోగణము 8 విధములు ఋషులు 54, 4 వ విధమును.

హారీతగణము. ఈ గణమునకు (1) హారీతులు, (2) యవక్రీతులు, (3) అంబరీషులు, (4) మాంధాతృలు, (5) కుత్సులు, అనిరుద్ధులు. 29 వే అంగిరగణములో 16 గోత్రములున్నవి. అందు 8 వ. హారీత, దీనికి అంగిరస, అంబరీష, యౌవనాశ్వ,

సింహళంతో భారతదేశ వర్తకం

'కొలంబో'లో చర్చలు

కొలంబో, డిసెంబరు 10: ఇండియా, సింహళాల మధ్య వర్తక వాణిజ్యాది కాలైన విషయాలను గూర్చి నేడిచ్చట సమాలోచనలు ప్రారంభమైనాయి.

అదివరకు ఇండియా నీలోనులమధ్య ఒక ఒప్పందం వుండిగాని, అది క్రితం సంవత్సరం ప్రారంభంలోనే అంతమైపోయింది. ఇప్పుడు తిరిగి దానిని పునరుద్ధరించవలసి ఉద్దేశించి ఈ సమాలోచనలు ప్రారంభమైనాయి.

ఇండియా తరఫున ఈ సమాలోచనలలో పాల్గొంటున్న ప్రతినిధివర్గానికి నీలోనులోవున్న మన హైకమిషనర్ శ్రీ వి. కె. శేషమనోనన్ నాయకత్వం వహించారు. భారత వాణిజ్యశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వి. కాల్, ఇండియన్ హైకమిషన్ వాణిజ్య కార్యదర్శి శ్రీ వి. కే. మూపండ్ లు ఇందులో సభ్యులుగా వున్నారు. నీలోనుతరఫున ఆదేశం వాణిజ్యమంత్రి హెచ్. డబ్ల్యు. అమరసూర్య ఈ సమాలోచనలలో పాల్గొంటున్నారు.

ఈ సమాలోచనలను ప్రారంభిస్తూ శ్రీ అమరసూర్యా ఇండియా సింహళాలమధ్య అనాదినిద్దంగా వుంటూవున్న సాంస్కృతిక సంబంధాలను గూర్చిన ప్రసక్తి తెచ్చి, ఇవి జయప్రదాలై ఫలదాయినులై వర్ధిల్లవలసిన అవసరం నీందగలదని ఆశిస్తున్నామన్నారు. నీలోనుతో ఇండియా జరుపుతున్న వర్తకంలో ఇండియాకే ఎప్పుడూ మిగులు కన్పిస్తూ వచ్చింది. 1948 లో ఈ మిగులు 410 లక్షల రూపాయలుగావుంది. నిదుడు అది 1510 లక్షలదాకా పెరిగింది. ఈ యేడు అక్టోబరునెల చివరకు ఈమిగులు 1230 లక్షలుగా వున్నట్లు అంచనాలు కన్పిస్తున్నాయి. ఇప్పుడు నీలోను ఇండియానుతో తాను చేస్తున్న వర్తకంలో తన సుకూర్తువతోస్తున్నలోటును తగ్గించుకోడానికే ప్రయత్నించదలచిన శ్రీ అమరసూర్యా అన్నారు. అట్లా అలోటును తగ్గించాలన్న ఉద్దేశంలో జరుగుతున్న వర్తకాన్ని పరిచయడం సాధ్యం ఎట్లా ప్రయత్నించకోవి జరగదని, పైగా వాణిజ్యవిస్తృతికే ప్రయత్నించేయబడుతుందని ఆయన స్పష్టంచేసారు. నీలోను ఇండియానుంచి వస్త్రాలు మొక్కువగా తెప్పించుకుంటుంది. పుగాకు దిగుమతి చేస్తూ వుంటుంది. ఇండియా అవస్త్రాల ఎగుమతులమీద కంట్రోలు పెట్టింది. నీలోను పుగాకు మీద పన్ను విధిస్తున్నది. ఈ రెంటిని సవరిస్తేవర్తకం ఈ రెండు దేశాలమధ్య ఇంకా బాగా జరుగుతుందని గూడా నీలోను వాణిజ్యమంత్రి అన్నారు.

భారత ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ శేషమనోన్ మాట్లాడుతూ, ఇండియా నీలోన్‌లకు అవాది నీద్దంగా వున్న సంబంధాలలో వర్తక సంబంధం గూడా ఒకటన్నారు. ఇప్పుడు నీలోనులో జరుపుతున్న వర్తకంలో ఇండియా నీలోను అవసరాలను గుర్తించి మరీ వ్యవహరిస్తున్నదని, ఇక ముందు గూడా అట్లాగే వ్యవహరించగలదని ఆయన అన్నారు. నీలోన్ అవసరాలను ఇండియా గమనిస్తున్నదనడానికి శ్రీ మీనన్ ఒక ఉదాహరణగూడా ఇచ్చారు. ఇండియాలో అపరే నూలుకు కరువున్నా వుంటే, నీలోను అడిగిందని 8250 బేళ్ల నూలును పరఫరాచేసి వుండడాన్ని ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు. నీలోను ఎక్కువగా పరుకులు పరఫరా చేస్తున్న దేశాలలో ఇండియా మూడోది. మరిఇండియాలో పరిశ్రమలు అభివృద్ధి పొందుతున్న కొద్దీ, యీ వర్తకం మరీ ఎక్కువ కాగలదనే ఆశిస్తున్నాను. ఈ విధంగా పెరిగే వర్తక వాణిజ్యాది సంబంధాల మూలంగా రాజకీయంగా వున్న అభిప్రాయభేదాలు గూడా తొలగిపోగలవని భావిస్తున్నాను అని శ్రీ మీనన్ అన్నారు.

ఈ సమాలోచనలు తిరిగి రేపు జరుగుతాయి.

బ్రిటన్- భారతదేశాల వ్యాపారం

న్యూఢిల్లీ, డిశంబరు 11: 1951 సంవత్సరం అక్టోబరు నెల చివరి వరకు బ్రిటన్‌తో జరిపిన వర్తకంలో ఇండియా 42 కోట్ల రూ మిగులు కన్పించింది. ఇండియా ఈ పదినెలల్లోను బ్రిటన్‌కు 16927,20000 రూపాయల సరుకులను ఎగుమతి చేసింది. బ్రిటన్ ఇండియాతో ఇదేకాలంలో దిగుమతి చేసిన సరుకుల విలువ 127,26,5000 రూపాయలు

ఆర్థిక విచారణసంఘ సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 10: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమధ్య రాబడి పన్నుల పంపిణీ మొదలైన సమస్యల పరిశీలనకు భారత ప్రభుత్వాన్యాయమూర్తి నియమించిన ఫైనాన్స్ కమిషన్ నేడు న్యూఢిల్లీలో తొలి సమావేశం జరిపింది. అధ్యక్షుడు కె. సి. నియోగి, ఒరిస్సా మాజీ గవర్నర్ వి. పి. మీనన్, బాంగ్లూర్ హైకోర్టు న్యాయమూర్తి కాపలేంద్రరావు, రిజర్వుబ్యాంకు ఆర్థిక పరిశోధనవిభాగపు డైరెక్టర్ మదన్, అర్థశాఖ సహాయ కార్యదర్శి రంగాచారి ఇందులో పాల్గొన్నారు.

నేటి సమావేశంలో సభ్యులు కమిషన్ కార్యక్రమం యాత్రత్నమీక్షించారు. అప్పుడే కొన్ని శాస్త్రాలు పన్నుల పంపిణీ, గ్రాంట్లు మొదలైన అంశాలమీద తమ అభిప్రాయాలను నివేదికల రూపంతో మనకు పంపినవి. వాటిని త్వరలోనే కమిషన్ పరిశీలిస్తుంది.

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

పండిట్ పంత్‌కు లక్ష రూపాయల నిధి సమర్పణ

లక్నో, డిసెంబరు 9: యు. పి. ముఖ్యమంత్రి పండిట్ గోవిందవల్లభ పంత్ నేడు ఇక్కడ కాంగ్రెసుఎన్నికల ప్రచారమును ప్రారంభిస్తూ కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఓటు చేయటమంటే అమూల్యమైన ఓటును వృథాచెయ్యటమేనని ఉద్బోధించారు. కాంగ్రెసు ఎన్నికలనిధికి గానూ లక్నో పురప్రముఖుల తరఫున పంత్ గారికి ఒక లక్ష రూపాయలు బహూకరించబడినవి. పంత్ గారు తమ ప్రసంగమును కొనసాగిస్తూ, కాంగ్రెసు దేశానికి స్వాతంత్ర్యమేగాక ఓటు హక్కును కూడ తీసుకొనివచ్చిందన్న విషయాన్ని ప్రజలు మరచిపోరన్నారు. నెహ్రూ దేశానికి మహాసాయకుడనీ, యీనాడు దేశంలో యీ యాసమంచించిన నాయకుడు లేడనీ, ప్రజలు నెహ్రూయేగనక తమకు సాయకుడుగా ఉండవలెనని భావించినట్లయితే వారు కాంగ్రెసుకే ఓటు చెయ్యవలె నని పంత్ అన్నారు.

పశ్చిమ భారత వాణిజ్య మండలి వారు నేడు బొంబాయిలో సమావేశమై జరిపే ఎన్నికలలో కాంగ్రెసుకే ఓటు ఇవ్వవలసిన ఆవశ్యకతను గుర్తించి ఆ సంస్థ ఇచ్చిన ఒక లక్ష రూపాయలు బహూకరించబడినవి. పంత్ గారు తమ ప్రసంగమును కొనసాగిస్తూ, కాంగ్రెసు దేశానికి స్వాతంత్ర్యమేగాక ఓటు హక్కును కూడ తీసుకొనివచ్చిందన్న విషయాన్ని ప్రజలు మరచిపోరన్నారు. నెహ్రూ దేశానికి మహాసాయకుడనీ, యీనాడు దేశంలో యీ యాసమంచించిన నాయకుడు లేడనీ, ప్రజలు నెహ్రూయేగనక తమకు సాయకుడుగా ఉండవలెనని భావించినట్లయితే వారు కాంగ్రెసుకే ఓటు చెయ్యవలె నని పంత్ అన్నారు.

ఢిల్లీ ఎసెంబ్లీకి భగత్ అమీన్‌చంద్ ఎన్నిక

న్యూఢిల్లీ, డిసెంబరు10: ఢిల్లీ రాష్ట్ర ఎసెంబ్లీకి అ. భా. హరిజనసమితి అధ్యక్షుడు భగత్ అమీన్‌చంద్ ఎన్నికయ్యారు. ఈ స్థానానికి పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి చౌదసీ హీలాంచందు వాపసుచేసుకు రిటర్నింగ్ అధికారి నిరాకరించారు. భగత్ అమీన్‌చందు ఇటీవలనే కాంగ్రెసునుండి రాజీనామా యిచ్చి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు.

ఫ్రెంచి ఇండియా ఎన్నికల 'ఫార్సు'

39 స్థానాల్లో 4 కే పోటీ

పుదుచ్చేరి, డిసెంబర్ 10: ఫ్రెంచి ఇండియా శాసనసభకు జరగబోతున్న ఎన్నికల్లో 39 స్థానాలకు గాను గింటికి మాత్రమే పోటీ ఉంటుందని వచ్చిన వార్తలు నేడు అధికారబాలితా ప్రకటనలో ధృవపడినవి.

పుదుచ్చేరిలో ఒక స్వతంత్ర అభ్యర్థి, మొదలియార్ పేట కమ్యూన్‌లో ఒక స్వతంత్ర అభ్యర్థి, యానాంలోని 2 స్థానాలకు 14 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. కారైకల్, మాహేలలో పోటీ లేదు. కాని పోటీచేయటం లేదు.

ఫ్రెంచి ఇండియా జాతీయపక్షాలన్నీ ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నవి.

జపాను భారతదేశాల మధ్య యుద్ధపరిస్థితి

జపాను పత్రికలో లేఖ

టోకియో, డిసెంబరు 10: జపాను స్వతంత్ర భారతదేశాలమధ్య యుద్ధ పరిస్థితి యేలా యేర్పడుతుందని అడుగుతూ ఒక లేఖకుడు బ్రాహీన ఉత్తరాన్ని టోకియో దైనికపత్రిక అయిన 'నిప్పన్ టైమ్సు' నేడు ప్రకటించింది. ఈ లేఖకుడు 'కాపాంద్రా' అనే పేరుతో ఇలా వ్రాశాడు: భారతదేశము జపానుపై యెప్పుడూ యుద్ధం ప్రకటించలేదు. బ్రిటిష్ రాజప్రతినిధి ఉత్తరువుల ననుసరించిన్నీ లండన్ ప్రభుత్వ ఉత్తరువుల ననుసరించిన్నీ భారత సైనికులు 1941 సం॥ పు యుద్ధంలో పాల్గొన్నారు. స్వతంత్ర భారతదేశమైనా వారు పాల్గొనలేదు. 1941 సం॥ లో జపాను భారతదేశాల మధ్య యుద్ధపరిస్థితి యేర్పడి వుండినట్లయితే 1798 సం॥ ఆనంతరము అమెరికా ఫ్రాన్సులమధ్య గూడా యుద్ధపరిస్థితి యేర్పడివుండాలి."

మధ్యభారత్‌లో 127 మంది కాంగ్రెస్ వాదులపై శిక్షణ చర్యలు

ఇందూర్, డిసెంబరు 10: కాంగ్రెస్ ఎన్నికల సంఘం నిర్ణయాలను ధిక్కరిస్తూ కాంగ్రెసు అభ్యర్థులకు పోటీగా స్వతంత్ర అభ్యర్థులుగా నిలిచిన 127 మంది కాంగ్రెసు వాదులను కాంగ్రెసుమంచి బహిష్కరిస్తూ మధ్యప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నిన్న తీర్మానించింది.

నూనె విక్రయానికి పర్షియా 'వస్తుమారక' పథకం

కొనుగోలుదార్లు పదిరోజుల్లో ఒప్పందానికి రావాలని హెచ్చరిక

టెహరాన్, డిశంబరు 10: "లోగడ ఆంగ్లో ఇండియన్ నూనె సంస్థవద్ద మంచిరూపొందుతూ ఉండిన దేశాలు మరి 10 రోజుల్లో పర్షియా జాతీయ నూనె సంస్థతో కొత్త ఒడంబడికలు జరుపుకోవాలి. లేకపోతే నూనె ఇతరులకు విక్రయించబడుతుంది" అని పర్షియా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు యీ రోజున ప్రకటించారు.

ఆయా దేశాలకు కొత్త ఒడంబడిక ముసాయిదాలు అందచేయమని విదేశాలలోని పర్షియన్ ప్రభుత్వ ప్రతినిధులు కాగా ప్రభుత్వం ఉత్తర్వు చేసినట్లుకూడా ఆయన పలికివచ్చారు. నూనె విక్రయం విషయమై ప్రభుత్వం ఉత్తర్వు అనుసరించనున్న కొత్త విధానాన్ని ప్రధాన మంత్రి డా॥ మహమ్మద్ మొసాదిక్ రేపు పార్లమెంటు ప్రతినిధుల సభలో ప్రకటించనున్నారు.

పర్షియాకు విదేశాలనుండి అవసరమైన సరకులకు నూనెను పరిహారంగా చెల్లించే కొత్త పద్ధతిని డాక్టర్ మొసాదిక్ ఆమోదించినట్లు జాతీయ నూనెసంస్థ ప్రచారశాఖాధికారి అబ్బాస్ వంజా ప్రకటించారు. ఈ విధానంలో విదేశాలకు నెస్సీమూరకపు చిక్కులు తొలగించుకోవచ్చు. నూనెపరిశ్రమనిర్వహణకు పర్షియా ప్రతినిధులు, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులుకలిసిన సంఘాన్ని శాశ్వతంగా ఏర్పాటుచేయడానికి పర్షియా అంగీకరిస్తుందని ఆయన అన్నారు. ఆ సంఘం నూనెఉత్పత్తి రిఫైనరీ కార్యకలాపాలను పర్యవేక్షించడమే కాక నూనె పరఫరా వ్యవహారాలు కూడా నిర్వహిస్తుంది.

పర్షియా నూనెపరిశ్రమకు ధర్మకర్తగావ్యవహరించడానికి సంసిద్ధంగా ఉన్నట్లు ప్రపంచబ్యాంకు సూచించిన దనిలండన్‌నుంచి విశ్వసనీయమైనవర్గాల వారితెలుస్తున్నది.

ప్రభుత్వ మధ్యవర్తితో కొన్ని ముఖాలు తమను మాత్రమూర్చడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపిస్తూ పార్లమెంటు భవనంలో తలదాచుకున్న 20 మంది ప్రతినిధులు, 32 మంది వార్తాపత్రికా సంపాదకులు ఈ రోజున శాంతి భద్రతలు పునరుద్ధరించమని కోరుతూ పర్షియా రాజుకు ఒక విజ్ఞప్తి పంపడానికి నిశ్చయించారు. టెహరాన్‌లో గురువారం నాడు జరిగిన సంఘర్షణలకు బాధ్యులైన వారందరిని కఠినంగా శిక్షించబడుతుందని ప్రధాని మొసాదిక్ ఈరోజున పెట్రోల్ రవాణ్య సమావేశంలో ప్రకటించారు. ఆసంఘర్షణలను పరిశోధించడానికి ఒక రహస్యసమావేశం ఏర్పాటు చేయబడినది.

టెహరాన్‌లోని 9 మంది పదేపటులు 10 మంది కార్మికులు కూడా ఈరోజున పార్లమెంటులో తలదాచుకున్నారు. కాంటికీకుల ఫిర్యాదులు పరిశీలించటానికి పార్లమెంటు స్పీకర్ అధ్యక్షతన క్రింద ఒక ఉపసంఘం సమావేశమైంది.

పర్షియా పార్లమెంటు సభ్యుల ప్రాణభీతి

టెహరాను, డిసెంబరు 9: గత గురువారమునాడు పరిషియాలో టెహరాను నగరమందు అల్లరులు జరిగినాయి. అప్పుడు పరిషియను పోలీసులు లాటీచార్జి చేశారు. పరిషియను పార్లమెంటు సభ్యులైనవారికి యిద్దరికి బాగా దెబ్బలు తగిలినాయి. డాక్టర్ పాహీగారికి దెబ్బలు తగిలినవని నేడు పరిషియా పార్లమెంటులో చెప్పారు. ఈరోజు ప్రభుత్వ ప్రతికూల పక్షము లోనివారు; అనగా ప్రస్తుతపు ప్రధాన మంత్రియగు మొసాదిక్కు పార్టీకి ప్రతికూలురు.

ఈ విధంగా సమ్మెలను మూసుటం జనులకు చెందినవారిని చాలామందిని పోలీసులు కొట్టారని పార్లమెంటు సభ్యులు నేడు హాలు మంతా కేకలు వేశారు. ఈ దుండగములకు పోలీసు దౌర్జన్యములకు నిరసనగా సభ్యులైన వారిని కొట్టేందుకు స్వదేశాంక మంత్రియైన అమీరు ఇహూరాను సలాను గారి ప్రధానమంత్రి మొసాదిక్కును నిందిస్తూ ప్రతికూలపక్ష సభ్యులన్నూ ఇదివరకు మొసాదిక్కు పక్షములోనుండిన సభ్యులును ఉపన్యసిస్తు చెప్పారు. ప్రభుత్వ ప్రతికూలపక్షమునకు చెందిన పార్లమెంటు సభ్యులను చంపివేస్తామని దుండగీండ్లు బెదిరించడం మూలంగా 15 మంది సభ్యులు పార్లమెంటు సభలోనే దాగుకొనియున్నారు. 82 మంది పత్రికా సంపాదకులు కూడా యీ విధంగా పార్లమెంటు సభా భవనంలోనే శరణుజొచ్చి యున్నారు. ఈవిధంగా ప్రాణాలుతీస్తామని బెదిరించేటటువంటి దుర్మార్గుల ముఠాలతో ప్రభుత్వం సాగించేటటువంటి ప్రధానియగు ముసాదిక్కును ఆ పదవి నుంచి తొలగించాలని పార్లమెంటును అడుగుచున్నారు. ప్రతికూల పక్షములో చేరిన కొన్ని పత్రికలను యీ దుర్మార్గులు గత గురువారం ధ్వంసం చేసి, లూటీచేశారు. శనివారంనాడు ఆ పత్రికల సంపాదకులు పార్లమెంటు భవనంలో శరణుజొచ్చిరి.

గత గురువారం జరిగిన అల్లరులలో ముగ్గురు పిల్లలు అపహరింపబడిరి. కాని తిరిగి తలివండ్రులకు ఒప్పగింపబడిరి. 40 మంది పిల్లలు అపహరించ బడినారనిన్ని ముగ్గురు పిల్లలను తిరిగి ఒప్పగించడానికి 8 వేల పౌనుల ధనం ఒక్కొక్క బిడ్డనిమిత్తము యివ్వవలె నన్ని ఆలాయిస్తే పిల్లలను తిరిగి యిస్తామన్నిన్ని బిడ్డలను ఎత్తుకుపోయిన దుర్మార్గుల చెదరిస్తూ ఉత్తరాలు వ్రాశారని డాక్టర్ అనే పర్షియను పత్రికవ్రాసింది.

ధర్మకర్తృత్వసంఘంలో నైరృతి ఆఫ్రికాచర్చ

మలాన్ ప్రభుత్వవిధానంపై భారతప్రభుత్వప్రతినిధి విమర్శ

పారిస్ డిసంబరు 10: నైరుతి ఆఫ్రికా సమస్యపై సమితితో రాయబారాలు ప్రారంభించాలని 8 దేశాలవారు కలసి ప్రతిపాదించిన తీర్మానంపై సమితి ధర్మకర్తృత్వ సంఘంలో నేడు చర్చజరిగింది. ఈతీర్మానంపై భారత ప్రతినిధి కర్నల్ బషీర్ హుస్సేన్ కైదీ ఉపన్యసిస్తూ ఇలా అన్నారు: "ద. ఆఫ్రికా ప్రభుత్వం మాండేట్ సిద్ధాంతాలను కాకులపాలు చేయడం మాత్రమేగాక నైరుతి ఆఫ్రికాను కలుపుకోడానికి ప్రయత్నించింది. ద. ఆఫ్రికా యింకా అలాగే యిస్తునే వున్నది. ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికాలతో మాత్రము వ్యవహరించద. ఆఫ్రికా యిచ్చపడుతున్నది. సమితి అధికారాన్ని తిరస్కరిస్తున్నది. ద. ఆఫ్రికా నూదన యెంతమాత్రమూ అంగీకారంకాదు. పైదేశి ఆఫ్రికా అంతర్జాతీయ ధర్మకర్తృత్వంక్రింద వుండాల్సిన దేశము. సమితి నిర్వహించాల్సిన ఈపవిత్రతా ధ్యేయము ఒక దేశానికి అప్పగించి పెట్టగూడదు"

తిరువాన్కూర్ కొచిన్‌లో పోలింగు ప్రారంభం

త్రివేంద్రం, డిసెంబరు 10: తిరువాన్కూర్ కొచిన్ సమాఖ్య లో నేడు పోలింగు ప్రారంభమయింది. జనవరి మొదటి వారంలో పూర్తి అవుతుంది.

తిరువాన్కూర్ కొచిన్ శాసనసభకురణ్ణి, పట్టణంద్రిట్ట తిరువళ్ళ, ఓమలూర్, కొడుప్రా నియోజక స్థానాలలోనూ, చిత్తూరు, నేమ్మరా, వడక్కంచేరిలోను పోలింగు జరుగుతున్నది.

115 వేలమంది పోటర్లకు 115 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయబడినవి. పొద్దున 7 గంటలకు పోలింగ్ ప్రారంభమయింది. స్త్రీలు కూడా పరవగా కాలులుతీస్తి వోటుచేసి వెళ్ళిపోతున్నారు.

బి. అండ్ సి. మిల్సు

మద్రాసు, డిసెంబరు 10: బి. అండ్ సి. మిల్సు యీనాళ తెరువబడింది. ఉదయం పనికి రావలసిన మొత్తం 8000 మందిలో 2400 పనివారు మాత్రం వచ్చారు. సాయంత్రం 800 పనివారు మాత్రమే రాగా మరుపటిరోజు రావలసిందని అధికారులు కోరారు.

కార్మిక యూనియన్ పనివారు పనిలోకి పోకూడదని పనుకట్టి రోజు తీర్మానించడం బట్టి ఆ సేకులు పనికి వెళ్లేలేదని తెలుస్తోంది. రోజు రోజు మిల్లుకువచ్చే పనివారి సంఖ్య ఎక్కువ కావచ్చునని మిల్లు అధికారులు ఆశిస్తున్నారు.

సరిహద్దు రాష్ట్రి ఎన్నికలను రద్దు చేయాలి

సరిహద్దు ముఖ్యమంత్రిపై ముస్లిమ్‌లీగు కార్యదర్శి ఆరోపణ

లాహోరు, డిసెంబరు 10: సరిహద్దు రాష్ట్రి పరిస్థితులు దుర్భరంగా వుండడంవల్ల ప్రజలు నిర్నిరోధంగా వోటు చేయజాలకపోయారు. కనుక ఆ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలు చెలామణి ప్రకటించాలి' అని నిఖిల పాకిస్థాన్ ముస్లింలీగు కార్యదర్శి యూసుఫ్ ఖటర్ అన్నాడు. సరిహద్దు ముఖ్యమంత్రి అబ్దుల్ కయూం తన్ను ఓడించడానికి నిరంకుశంగా ప్రకటించాడని ఆక్రమపద్ధతులను అవలంబించాడు ఖటర్ అంటున్నాడు. సరిహద్దు ముస్లిమ్‌లీగులో ఖటర్ మైనారిటీ వర్గనాయకుడు. రాష్ట్రీయ ముస్లిమ్‌లీగు అధ్యక్షపదవికి ముఖ్యమంత్రి అబ్దుల్ కయూమ్ ఎన్నికను ఆయన ప్రతిఘటించాడు. ఈరెండు ముస్లిమ్‌లీగ్ టిక్కెట్టుపై ఎన్నికకు నిలవాల్సి వుండెను కాని ముఖ్యమంత్రి పై ఆరోపణలు చేసి తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నాడు. సంగతులన్నీ ముస్లిమ్‌లీగు అధ్యక్షుడగు ఖ్వాజా నాజిముద్దీనుకు తెలపడానికి గాను ఖటర్ పెషా ఉదయము కరాచీ వెళ్ళుతున్నాడు. సరిహద్దులీగు కయూమ్ ముఠా అధికారం పాకడానికి పాధ పంగా వున్నదని ఖటర్ అన్నాడు.

ఎన్నికల పిటిషన్లపై హైకోర్టు తీర్పు

మదరాసు, డిశంబరు 11: మదరాసు హైకోర్టులో న్యాయమూర్తులు శ్రీ కే. సుబ్బరావు, శ్రీ టి. యల్ వెంకట్రామయ్యార్ గార్లు ఎన్నికల తీగాదాల పిటిషన్లను విచారణచేసే అధికారం రాజ్యాంగదత్తం 329 (బి) ప్రకారం తమకు లేదని యీనాళ తీర్పు చెప్పతూ ఎన్నికల పిటిషన్లన్నిటిని కొట్టివేశారు.

"ఎన్నిక"అనేపదంలో అభ్యర్థులను ఎన్నుకోవాలనే ప్రకటన మొదలు నామినేషనుమున్నగు అంతర్భాగాల్లో పహ ఫలితం ప్రకటనవరకు జరిగే తేదంగమంతా యిమిడియున్నదనియే మా అభిప్రాయమైయున్నది గనుక ఎన్నికకు సంబంధించిన యే వ్యవహారముగాని అక్రమాలుగాని రాజ్యాంగ దత్తంగా తెలుపబడియుండే విధమున ఎన్నిక విచారణ ట్రిబ్యునల్ పద్ధతే దరఖాస్తు పెట్టుకొని పరిహారం పొందవలసియున్నది. అందువల్ల రాజ్యాంగచట్టం 329 (బి) ప్రకారం అట్టి పిటిషనను విచారణచేయుటకు కోర్టులకు అధికారంలేదు. ఈ అభిప్రాయం అనుసరించి ఎన్నికల తగాదా పిటిషన్లన్నిటిని ఎదిరపక్షము న్యాయయాచనలకర్చులను భరించాల్సివట్లు తెలుపుతూ న్యాయమూర్తులు కొట్టివేశారు.

ఎన్నికల పిటిషన్లపై మదరాసు హైకోర్టు గావించిన తీర్పుపై సుప్రీంకోర్టు అపీలు చేసుకోటానికి సర్టిఫికేటు యివ్వాలని పిటిషన్ దార్లలో కొందరి తిరస్కార అప్పటికప్పుడు దాఖలైన దరఖాస్తులమీద న్యాయమూర్తులు ఉభయపక్షాల వాదనలను కొంతవరకు విని వాటిని పూర్తిగా వినుటకు సావకాశంలేక గురువారానికి వాయిదా వేశారు.

సుప్రీం హైకోర్టు నిర్ణయం

రాజకోట్, డిసెంబరు 10: పార్లమెంటుకు పోటీ చేసిన పరశురాం మూల్‌చాన్ అనే అభ్యర్థి తన నామినేషన్‌ను రిటర్నింగు అధికారి నిరాకరించినందుకు పెట్టుకున్న దరఖాస్తును సుప్రీం హైకోర్టు నేడుతోసి వేసింది.

విశాఖ హార్బరులో ఓడల రాకపోకలకు ఆటంకం

బంగాళాఖాతంలో విపరీతమైన తుపానుఫలితం

విశాఖపట్టణం, డిసెంబరు 10: ఇవాళ, బంగాళాఖాతంలో విపరీతమైన తుపానుగాలులు చెలరేగడం మూలంగా, సముద్రంలో అంతర్గతప్రవాహాలు యేర్పడి విశాఖ హార్బరులోని పీడలు, బయటకు పోవడంగాని, బయటనుండి హార్బరులోకి రావడంగాని నిలచిపోయింది. ఈ తుపాను గాలులు సముద్రంమీద చేరి ఉన్నా సముద్ర కెరటాలు గానీకి ఉధృతత లేకపోవల్ల, వీచిరోడ్డు మునిగిపోయింది.

డాల్ఫిన్స్‌నోస్ మలుపుదగ్గర కెరటాలు విశ్వేశ్వరయ్యపేరిట కట్టబడి ఉన్న అడ్డు కట్ట ఎత్తునకలేస్తున్నాయి. ఈ అడ్డుకట్ట కనపడకుండా ఉన్నది. సముద్రంపై పెనుతుపాను గాలులు వీస్తున్నప్పటికీ, ఆకాశం దట్టమైన మేఘాలతో కమ్ముబడి ఉన్నప్పటికీ, భూమిమీదమాత్రం ఆగాలు లేవు. వర్షంగూడాలేదు. హార్బరులో ఉన్న నౌకలు, హార్బరు కౌలువముఖ ద్వారంవద్దఉన్న నౌకలు, భద్రంగా లంగరు వేయబడిఉన్నవి. హార్బరులో పనులన్నీ ఆగిపోయాయి. సముద్రం యింత కల్లోలంగా ఉండడం, చాలా సంవత్సరాలు తానెన్నడూ చూచి ఉండలేదని, రేవు పరిపాలనాధికారి పంజాండప్ప అన్నారు. ఈ రాత్రి యీ కల్లోలం మరింత తీవ్రమైనా, రేపు మధ్యాహ్నానికి పూర్తిగా తగ్గిపోవచ్చునని ఆయన ఆశిస్తున్నారు. సముద్రంలో యీ తుపానుగాలులు ప్రారంభమైనప్పుడు కొన్ని ఓడలు అటూ యిటూ ఊగిసలాడాయి. కాని నష్టమేమీ సంభవించలేదు. (స్వ. వి.)

గురువారం ఉదయానికి పరిస్థితి చక్కబడవచ్చు

విశాఖపట్టణం, డిసెంబరు 11: విశాఖ హార్బరులోకి సముద్రంలో యేర్పడిన కల్లోలం యింకా ఉధృతంగానే ఉన్నది. హార్బరు కౌలువ ముఖద్వారంవద్ద లోతు తగ్గిచూడగా, 5 అడుగుల మందాన మేటపట్టినట్లు తేలియవచ్చింది. ఈ మెరకతివ్వకాసికి, రేవు పరిపాలనాధికారి పంజాండప్ప తగిన ఉత్తర్వులు జారీచేశారు. తివ్వ కంపని జరుగుతున్నది. గురువారం ఉదయానికిగాని నౌకల రాకపోకలు మామూలుగా ప్రారంభిస్తు[illegible]

ప్రభుత్వజోక్యంనుంచి విశ్వవిద్యాలయాలకు విముక్తి లభించాలి

సక్రమ నిర్వహణకు అత్యవసరమని డాక్టర్ ఎ. ఎల్. మొదలియార్ ఉద్ఘాటన

కటక్, డిసెంబరు 11: "విశ్వవిద్యాలయవ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యం ఎంత తగ్గితే, వాటి సక్రమ నిర్వహణకు అంతమంచిది. అవి సంతృప్తికరమయిన ప్రమాణాలను విరాఘాటంగా అనుసరించవలెనంటే, ప్రభుత్వశాఖలనే రథచక్రాలకు తమను కట్టివేసుకోవకూడదు" అని మద్రాసు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సెలర్ డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ నేడిక్కడ ఉత్కళ విశ్వవిద్యాలయపట్టప్రదానోత్సవంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

"ప్రభుత్వ జోక్యంలేకుండా విశ్వవిద్యాలయాలకు స్వయం నిర్ణయాధికారం ఉండాలంటే వాటిమీద ప్రభుత్వ ప్రాధాన్యం ప్రసరించరాదని కాని పరిగా పనిచేయవప్పుడు ప్రభుత్వ పర్యవేక్షణ ఉండరాదని కాని, చెప్పటంకాదు. ఆ జోక్యమన్నది అతిసంకుచితమే ఉండాలి. విశ్వవిద్యాలయాలు పంచ్కరణలు కోరినప్పుడే పర్యవేక్షణ సంఘాలు ఏర్పడాలి. ప్రభుత్వాలన్నవి ఎప్పటికప్పుడు ప్రజల శాస్త్రీయ అభిరుచుల ననుసరించే ఏర్పడుతూ ఉంటవి. ఈ శాస్త్రీయ ఆశయాలకు విధానాలకు విశ్వవిద్యాలయాలలోను కాకుండా ఉండరాదు."

"కేవలం శాస్త్ర విద్యాభ్యాసమే విద్యకాదు. అన్ని విషయాలనూ తెలుసుకున్నప్పుడే విద్య అవుతుంది. ఈ నాడు మానవ సమాజం విద్యావంతులకే భయపడవలసి ఉన్నది కాని సాధారణ అజ్ఞానికి ప్రజలకు భయపడక్కర్లేదు. మానవ జాగరికతకు ఎక్కువ ప్రోత్సాహం చేయ కలిగింది విద్యా, సాంకేతిక శాస్త్రాల్లో ఉన్నతి స్థాయిలో ఉన్నవారే. అందువల్ల శ్వవిద్యాలయాలే విశ్వం పాత్మిక జాగరికతను పెంపొందిస్తున్న వేమో నన్నట్లు కనిపిస్తుంది.

కాని ఇది నిజంకాదు. సమాజ జీవనం అంతకంతకూ క్లిష్టం అవుతున్న కొద్దీ, పాంథికాభిప్రాయాలూ, ప్రభుత్వ కర్తవ్యాలూ పెరిగిపోతున్న కొద్దీ, విశ్వవిద్యాలయాల నిర్వహణలో మార్పులు రాక తప్పటంలేదు. సరిగా అర్థం చేసుకోవకుండా ఇష్టం వచ్చినట్లు ప్రచారమవుతున్న శ్రేయోరాజ్యం వంటి విభిన్న సిద్ధాంతాలు ప్రబలిన ఈ రోజుల్లో విశ్వవిద్యాలయాలపట ప్రజలబైభరీరూరీపోయింది.

10 పంలు మద్రాసు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సెలర్‌గా నేను ఒక విషయాన్ని గమనించాను. కొన్ని ప్రభుత్వశాఖలు విశ్వవిద్యాలయాలను కేవలం తమ సిబ్బంది అవసరాలను తీర్చే సంస్థలుగా చేయాలన్న పైఖరిని ప్రదర్శిస్తున్నవి. అధికారులు ప్రతిపాదించిన జాబితా అభివృద్ధినూచనలను విశ్వవిద్యాలయాలు స్వీకరించదలచ్చునా కాని, ప్రభుత్వ శాఖలకు విశ్వవిద్యాలయాలు కట్టుపడిపోకూడదు.

ప్రభుత్వ ఆర్థిక సహాయం తీసుకుంటేనే విశ్వ విద్యాలయాలకు ప్రభుత్వం కొన్ని షరతులను పెట్టవచ్చునన్న అభిప్రాయం ఉన్నది కాని అది సరికాదు. బ్రిటన్‌లో ఎలా కొన్ని కోట్ల పౌన్లను విశ్వవిద్యాలయాలకు ఖర్చుపెట్టే గ్రాంట్స్ కమిటీలో విద్యావేత్తలే యెక్కువగా ఉండి, విశ్వవిద్యాలయ సహాయంలో పార్టీ రాజకీయాల ప్రభావం కనిపించకుండా శ్రద్ధతీసుకుంటారు.

ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగుల న

ఉచితము

ఈ మధ్య పెండ్రాకరం కాళ్ళకంగా పిలిచేయుచు నొప్పులేక శక్తంలేక బాధపడ్డవారు ఈ మధ్య పెండ్రాకరం మోటవ్వ శరీరం మృదువుగానుండుటకు గొప్ప ఔషధమని, కాలికి విద్యుత్తునకు సంబంధించిన ఈ మందు ప్రకాశించి ఉపయోగపడు. ఇరవై బిళ్ళ ఒక్క రూపాయి 3 బిళ్ళలు రు/- ఈ మందు వ్యాపారదారులకి ఇవ్వబడుతుంది అందరికి తప్పక 15 సంవత్సరాలుగా ఒక ప్రాచీన తెలుపుతాము. కొండుమూరుగారు. కొత్త అనుభవకారగోలు యిస్తాము. మూడు రుపాయలకే మూడు ప్యాకెట్ రు ఇచ్చెదం. 6 గ్రాముల 2 పుష్కరాలు ఒకటి వెయ్యబోయేటి. మరియు ఇతర ఔషధాలు యివ్వబడును. పోస్టేజి ప్యాకింగు ఉచితం. ఈ కొత్తగా కొనకాలం మూర్తిగా.

Chandra Gupta Pharmacy,
(A.P.M.) Putlighar, Amritsar.

మెషినరీ

క్రాంకుషాఫ్టు 1-20 హెచ్.పి. ఎలక్ట్రిక్ మోటర్లు, పైపులు, డీజిల్, పెట్రోలు ఇంజిన్లు అమ్మబడును. వివరములకు: సెన్సర్ ఆండ్ కో, పో. బా. 170, మద్రాసు.

మెషినరీ

పైపులు, ట్యూబులు, పైపులు పైపులు పైపులు

అమ్మకానికి

CHEVROLET

చెవ్రొలెట్ ఉపయోగించబడిన బస్సులు

సరసమైన ధరలకు

1943, 1944, 1945 మోడల్స్

సదర్న్ రోడ్‌వేస్ లిమిటెడ్., మధుర.

TV5Z-28 T8

సరికొత్త జపాన్ సిలిండర్ మెషీనులు.

జపాన్‌లో ఒసాకా ప్రింటింగ్ ఇంక్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్ వారిచే తయారుచేయబడినవి.

రెడి డెలివరీ.



సింగిల్ డెమ్మీ డాసన్ స్టయిల్ మోడల్ నెం. 200. సైజు 18 × 24.



జపాన్‌లో ప్రఖ్యాత బిరక్ వర్క్స్‌వారిచే తయారుచేయబడిన పెనుడాసన్ స్టయిల్ డబుల్ క్రౌన్ మోడల్ నెం. 500. సైజు 22 × 32.

సింగిల్ డెమ్మీ మోడల్ నెం. 600. సైజు 18 × 24.

ఆర్డర్లు పాటరన్ జపాన్ ప్రెడిల్స్ 18 × 18 & 14 × 15 సైజులలో.

S. S. M. S. కాయస్కీడిక్ ఎలక్ట్రిక్ స్టీమురులో వస్తున్నవి.

లోటరెనిన్, పోస్టుపెట్టు, బోర్డులు, పట్టు, వెల్వెట్ జెపెర్స్, వెల్లు లేపింగ్, కలర్ ఇన్యూడి మ్యాస్ పేపర్లు, ఇతర ప్రింటింగ్, వ్రాత కాగితములు పగ్గాల పపయిదారులకు.

K. E. నాయ్‌కర్ & కంపెనీ (మానేజింగ్ పార్టనర్లు)
31, లింగిచెట్టి వీధి, మద్రాసు 1



Exide

ఎక్సైడ్ బ్యాటరీలు

మాగశక్తి చేయుటకు

చాలకాలం మన్నుటకు

రక్షిత ఇండియా, సంస్థానములకు మేనేజింగ్ ఏజంట్లు:
జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కలకత్తా 2.
బ్రాంచీలు: బెంగుళూరు, కోయంబత్తూరు, పిఠాపురం.



'శాంతి సౌభాగ్యాలను కాంక్షిస్తే కాంగ్రెసుకే మీ వోటు'

ఆంధ్రదేశంలో పల్లెపల్లెనా అభ్యర్థుల ప్రచారం

నుజ్రాను, డిసెంబరు 8: ఆంధ్రదేశం నలుమూలలా కాంగ్రెసు ఎన్నికలకు ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఆయా నియోజక వర్గాలలో కాంగ్రెసుతరఫున ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు పల్లెలకు పల్లెలకు ప్రయాణము అయ్యి, సభలు జరిపి, యీ వారాన్లలోనూ కాంగ్రెసు సాధించిన పనులు, మున్ముందు తలపెట్టిన అభ్యుదయ కార్యక్రమాలను జనసామాన్యానికి విశదపరచి, దేశం శాంతి సౌభాగ్యాలతో విరాజిల్లుటకు, కాంగ్రెసును గెలిపించండని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆయా కార్యాలయాలనుండి మా కందిన ఎన్నికల ప్రచార వార్తలను యీ దిగువ పొందుపరుస్తున్నాం.

పార్వతీపురం

పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గోవిందరామస్వామిగారు, పాలకోపాలరావు మొదలగు హరిజనోద్ధారకులు, చీపురుపల్లి, పొందూరు వగైరాలు, గజపతినగరం, నిమ్మలవలస, పాలకొండ్యాం, పెనుమాలి తెర్లాం, ఉత్తరవల్లి, తమ్మిడిపురం మొదలైన ప్రాంతాలకు వెళ్ళి సభలు జరిపి కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను గురించి జవాహర్ పండిట్ నెహ్రూ కాయకల్పం అవశ్యకతను గురించి వివరించి కాంగ్రెసు విజయానికి తోడ్పడవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

చోడవరం

పార్లమెంటుకు కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న కోణార్కండుసుబ్బారావుగారు యిక్కడి, పాలాయణ చలమలశెట్టి అధ్యక్షతన జరిగిన సభలో ఉపన్యసిస్తూ, కాంగ్రెసు అభ్యర్థియైన తనను గెలిపించాల్సిందిగా విజ్ఞప్తిచేశారు. ఈ జిల్లాసంబంధించిన కాంగ్రెసు పరిపాలనలోని లోపాలను గురించి పలువురు ప్రశ్నలు వేశారు. వాటిలో కొన్నింటికి అధ్యక్షుడు సమాధానాలు చెప్పారు.

శ్రీకాకుళం

కాంగ్రెసు తరఫున నిలబెట్టబడిన హరిజనాభ్యర్థిని బలపరచుటకై హరిజన కార్యకర్తలు మద్దిపట్ల నారాయణ అధ్యక్షతన ఇటీవల సమావేశమైనారు. శ్రీకాకుళం తాలూకా హరిజన కాంగ్రెసుసంఘ కార్యదర్శి మామిడి రాఘవరావుగారు హరిజనులకు కాంగ్రెసు చేసిన కార్యక్రమాన్ని తెలియపరచారు. కాంగ్రెసు అభ్యర్థియైన కొత్తపల్లి సర్వయ్యగారిని గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. ప్రతి గ్రామంలోను కాంగ్రెసుప్రచారం జరుపుటకు ఒక ఆర్గనైజింగు కమిటీని యేర్పాటు చేసుకొన్నారు.

శాకినాడ

పార్లమెంటుస్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగానిలిచిన మొపలికంటి తిరుమల రావుగారు, దాసోరామము, అదివారిపేట మున్నగు గ్రామాలలో బహిరంగ సభలందుపాల్గొని కాంగ్రెసు కార్యక్రమాన్ని వివరించారు అన్ని చోట్లప్రజలు అమితోత్సాహాన్ని ప్రదర్శించారు. సోమవారం ఉదయం కాకినాడ రహదారి బరగళాలో పురప్రముఖులను కలుసుకొని మాట్లాడించారు. ఎన్నికలలో కాంగ్రెసు కే బలపరుస్తామని హామీయిచ్చారు.

రాజమండ్రి

రాజమండ్రి నియోజక వర్గంనుంచి పార్లమెంటుకు కాంగ్రెసు అభ్యర్థినిగా పోటీచేస్తున్న శ్రీమతి సుమ్మడిదల దుర్గాబాయమ్మగారు, యీ నెల 1, 2 తేదీలలో కొత్తపేట డివిజన్‌లో ఎన్నికల ప్రచారసభలు జరిపారు ఉబ్బలి, ఉబలంక, రావులపాలెం, కొత్తపేట, ఆత్రేయపురం, పుల్లేటికుర్రు, అవిడి, గన్నవరం జి. పెదపూడి, ర్యాలి మొదలగు గ్రామాలలో కాంగ్రెసును బలపరచాల్సిన అవసరాన్ని గుర్తించవలసిందిగా ప్రజలకు దుర్గాబాయమ్మగారు విజ్ఞప్తిచేశారు రాజమండ్రి పార్లమెంటు రిజర్వుడు స్థానానికి కాంగ్రెసు అభ్యర్థియైన పి. గోపాల కృష్ణ, వాడ్రేవుతోగి పంతులు, ముట్నూరి పోమసుందరం, దుద్రరాజు రామలింగరాజు, పెన్మత్సా సత్యనారాయణ ప్రభృతులు దుర్గాబాయమ్మగారి వెంటవెళ్లి ఆయా సభలలోపాల్గొని దుర్గాబాయమ్మగారిని గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

యువజన కాంగ్రెసు యాజమాన్యాన 29 వ తేదీ సాయంత్రం కొప్పవీధిలో కురుపూడి ముత్యంగారి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీమతి దుర్గాబాయి, ముట్నూరి పోమసుందరం, అబ్బిరెడ్డి ముత్యాలరావుగారలు కాంగ్రెసు దేశానికి చేసిన సేవను ఉగ్గడిస్తూ, కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాకినాడవారు మల్లయ్యపేటలో యువజన కాంగ్రెసు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ముట్నూరి పోమసుందరం పేమన వెంకటప్పామిగారు కాంగ్రెసు గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

దుర్గాపాలెంగారు పి. గోపాలకృష్ణగారు 4, 5 తేదీలలో పొన్నాడా, ఆలమూరు, మూలస్థానం అంగరాపేటకి పామర్రు, ఎండగండి, పంధిపూడి, పిపర్లపల్లి, పెదపల్లి, చింతలూరు, కలవచర్ల పెనికేరు పవాలుపేట, పర్రిపూడి మొదలగు గ్రామాలకు వెళ్లి కాంగ్రెసు కార్యక్రమాన్ని వివరించారు.

నర్సాపురం

ఈ తాలూకాలో ఎన్నికల ప్రచారం నిమిత్తం పాలకొల్లు, ఆచంట, నర్సాపురములలో అఫీసులయేర్పాటు చేశారు. ఈ నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి అల్లూరి సత్యనారాయణరాజుగారు తాలూకా కాంగ్రెసు ప్రముఖులతో కలిసి యీ 2 వ తేదీనుండి వెంపచేరిపాలెం, ముత్యాలపల్లి, కాశీపట్టణ మొగల్తూరు, లక్ష్మణేశ్వరం, వేమలదీవి గ్రామాలలో బహిరంగసభలుజరిపి, కాంగ్రెసు ప్రణాళికను వివరించారు. ఈ జాబితాప్రకారం కాంగ్రెసు ప్రభుత్వాలు ప్రజలకు చేసిన మేలును గురించి తెప్పారు. కాంగ్రెసును గెలిపించాలనిగా విజ్ఞప్తి చేశారు. తాలూకా అంతటా వలంటీర్లు దళాలు, దళాలుగా సైకిళ్ళమీద కాలినడకన గ్రామగ్రామానికి వెళ్ళి ప్రచారం సాగిస్తున్నారు

పశ్చిమగోదావరి జిల్లా బోర్డు అధ్యక్షుడు మూగంటి సీతారామజానుగారు యీ 8 వ తేదీనుండి యీ తాలూకాలో కాంగ్రెసు ప్రచారక చేస్తున్నారు. ఎలమంచిలి గ్రామములలో జిల్లాబోర్డు గ్రంథాలయానికి ప్రారంభోత్సవం జరిపారు. కాంగ్రెసు సాధించిన కార్యక్రమాన్ని వివరించి యీ జిల్లాలో కాంగ్రెసు గెలుపు తథ్యమని చెప్పారు.

'కాంగ్రెసుకే మా ఓటు'

కొవ్వూరుతాలూకా చిర్కాల గ్రామములో యీ రవ తేదీ ప్రజలు పెద్ద సభ జరిపి "కాంగ్రెసుకే మా ఓటు యిస్తాము" అని ప్రకటించారు.

ఏలూరు

పట్టణ యువజన కాంగ్రెసువారు శుక్రవారం మూడే వెంకటనారాయణగారి అధ్యక్షతన సమావేశమై ఎన్నికలలో కాంగ్రెసు గెలుచునట్లు చేయుటకు, ఒక కార్యక్రమాన్ని తయారుచేసి నిమిత్తం, అధ్యక్షు, ఉపాధ్యక్షు కార్యదర్శులతో ఒక ఉపసంఘాన్ని నియమించారు

నిడదవోలు

గత 29 వ తేదీ ఉదయం కాలువపర్రువు ఉన్న సత్రంవద్ద తుడుమూరి వరదేశగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఏలూరు నియోజక వర్గంలో పార్లమెంటుకు కాంగ్రెసు అభ్యర్థిని పోటీ చేస్తున్న అమ్మన్న రాజా, రిజర్వుడు స్థానం అభ్యర్థి సిద్ధాబత్తుల ప్రకాశరావు బాపినీడు, పంబూరి శ్రీనివాసరావు గారలు సభలో పాల్గొన్నారు. "ప్రజాపార్టీగాని మరే పార్టీగాని ఏదో హామీస్తాము అనుకోవడం ధ్రువం. ఏది సాధించిన కాంగ్రెసు ఒక్కటే. ప్రజాసేవే పరమార్థంగా పెట్టుకొని పనిచేస్తున్న కాంగ్రెసును గెలిపించండి" అని అమ్మన్న రాజాగారు విజ్ఞప్తి చేశారు.

తిరువారి సిద్ధాబత్తుల ప్రకాశరావు, శ్రీమతి మోల్పూరి చుక్కమ్మ, శ్రీనివాసరావు, మొదలగువారు ఉపన్యసించారు.

పూడిపల్లులో జరిగిన బహిరంగ సభలో ప్రజలంతా తమ ఓట్లను కాంగ్రెసుకే యిస్తామని చెబుతూ జయజయధ్వానాలు చేశారు అమ్మన్న రాజా, సిద్ధాబత్తుల ప్రకాశరావు, అల్లూరి బాపినీడు, పంబూరి శ్రీనివాసరావు గారలు మద్దూరు చాగల్లు కొవ్వూరు జీలకర్రపల్లి తాళ్లూడి కూటాల, పాలకర్రం, దొండపూడి, దివ్వకాయలపాడు, కొయ్యలగూడెం బయ్యనగూడెం గ్రామాలలో బహిరంగసభలో పాల్గొని కాంగ్రెసు కార్యక్రమాన్ని వివరించి కాంగ్రెసు గుర్తు గల పెట్టెలో నే ఓట్లు వేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు

తాడేపల్లిగూడెం

ఈ తాలూకా కాంగ్రెసు ఎన్నికల శిబిరంలో తాలూకా కాంగ్రెసు పంచాయతీ పార్లమెంటరీ సభ్య సమావేశము, తాలూకా యువజన పర్యవేక్షణ సమావేశ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తిగారి అధ్యక్షతన జరిగినది. నిర్దిష్టమైన లక్ష్యాలు, సిద్ధాంతాలు కార్యక్రమాలు లేని పార్టీలు అధికారంలోకివస్తే అరాచకం తప్పదన్న సత్యాన్ని గుర్తించి, ప్రతి కాంగ్రెసు ప్రాథమిక పంచాయితీ దారుడు, కాంగ్రెసు అభిమాని, ప్రతి గ్రామంలో కనీసం 20 మంది వాలంటీర్లను తయారుచేసి, వారిసహాయంతో పల్లెపల్లెనా కాంగ్రెసు కార్యక్రమాన్ని విరివిగా ప్రచారం చేసి ప్రజలకు నచ్చజెప్పి, కాంగ్రెసు గెలుపుకు తోడ్పడవలసిందిగా కోరుతూ తీర్మానించడమైనది.

కాంగ్రెసు ప్రాథమిక సభ్యులను చేర్పించే గడువు 1952 మార్చి నెలాఖరువరకూ పొడిగించాల్సిందిగా అఖిల భారత కాంగ్రెసు సంఘాన్ని కోరుతూ మరో తీర్మానం చేశారు. ఈ తాలూకాలోని ప్రతిపక్షాలకు, ఒక ఎన్నికల శిబిరాన్ని ఆ శిబిరానికి 100 మంది వాలంటీర్లను ఏర్పాటు చేయుటకు నిశ్చయించారు. ఎన్నికల ప్రచారకార్యనిర్వాహకులుగా దుగ్గిరాల వెంకటకృష్ణమూర్తి, ఎర్రంశెట్టి సూర్యప్రకాశరావు, చేగిరెడ్డి రామశాస్త్రి గార్లను నియమించారు. ప్రభుత్వం రైతులకు ఎరువుల రూపంలో యిచ్చిన అప్పుల వెలింపు గడువుమార్చి మాసాంతము వరకు పొడిగించాల్సిందిగా కోరారు.

జగ్గయ్యపేట

కాన్పు కాపనపల్లి జగ్గయ్యపేట నియోజక వర్గం ఎన్నికల ప్రచారనిర్వహణకమిటివారు యీ రోజు నందిగామ తాలూకా కాంగ్రెసు కార్యాలయంలో కాపుమాను కోటేశ్వరరావు గారి అధ్యక్షతన సమావేశమై కమిటీ అధ్యక్షునిగా దోకిపల్లి లక్ష్మీపతి గారిని, ప్రధాన కార్యదర్శిగా గెల్లా చినలక్ష్మీనారాయణగారిని ఎన్నుకొన్నారు. సభ అధ్యక్షుడు కోటేశ్వరరావుగారు, అభ్యర్థి బండి తిరుపతయ్య, తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు రేపాల బుచ్చిరాము రేపయ్య గ్రేష్టీగారు, కాంగ్రెసు కార్యకర్తలవిభుడు తెలియపరిచారు.

గత 29 మధ్యాహ్నం నిజయ లక్ష్మీటాకీసులో నందిగామ తాలూకా కాంగ్రెసు యాజమాన్యాన, కలపాల సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతన కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరిగింది. కాజ్యంకిష్టా, పెట్టిపల్లి పంచిరెడ్డి, దాగర్లమూడి వెంకట్రామయ్య, డి యస్. రాజు, అమరపాటి శ్రీరామమూర్తి రేపాల గ్రేష్టీ మొదలగువారు కాంగ్రెసు జయము పొందవలసిన అవసరాన్ని గురించి తెప్పారు. ఈ నియోజక వర్గంనుండి రాష్ట్ర కొవ్వపభకు కాంగ్రెసు అభ్యర్థిగా నిలిచిన బండి తిరుపతయ్యగారిని గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

పెనుగంచిప్రోలు

ఈ పిర్కాలోని తాళ్లూరు, మూచివేని పాలెంగ్రామములలో జరిగిన బహిరంగసభలలో, కాకాని వెంకటరత్నంగారు పాల్గొన్నారు. కాకాని వెంకటరత్నం, రేపాల గ్రేష్టీ, కాకాని వర్యయ్య. మధి నేని సూర్యనారాయణ, పి. జగన్నాథరావు ప్రభృతులు, కాంగ్రెసును గెలిపించండని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

కంచర్లపల్లి నియోజకవర్గం లోని గంగేపల్లి, గోళ్ళపూడి, కొణతాలపల్లి, వెల్లంకి, దామూరు, అన్నవరం, జయంతి, పెద్దాపురంగ్రామాలలో కె సూర్యప్రకాశరావు, రేపాల బుచ్చిరామయ్య గ్రేష్టీ, దమ్మాలపాటి వెంకటప్పయ్య, కాకాని వెంకట సుబ్బయ్య, అబ్దుల్ ఖాదర్ గారలు పర్యటించి, కాంగ్రెసును గెలిపించాల్సిందిగా విజ్ఞప్తిచేశారు. చనటపల్లి, కొణతమర్రూరు, దొడ్డదేవరపాడు గ్రామాలలో సూడా సభలుజరిపారు.

విజయవాడ

ఈ 8 వ తేదీన చిట్టినగర్ లో కాంగ్రెసు ఎన్నికల ప్రచారసభ జరిగింది. పిల్లా వెంకటరత్నం కవి, వాయవ రాములు, సుంకర సుబ్బారావు, కవర్ దాసు ప్రభృతులు మరుపిళ్ళ చిట్టిగారిని గెలిపించవలసిందిగా సభికులకు విజ్ఞప్తి చేశారు.

తిరువూరు తాలూకా

కృష్ణాజిల్లా కాంగ్రెసుఅధ్యక్షులు తిరువూరు నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి పేట కొవయ్య, పూటుకూరు పరమేశ్వరరావు, వంకమామిడి శేషాచలం, మలుకుట్ల వెంకటప్పయ్యగారలు కాంగ్రెసు కార్యకర్తలు, అభిమానులు కలసి, నేమలి, కొణిజెర్ల, పుమ్మడిదేవిపల్లి, పెంగోలను, తునికిపాడు దుండిరాలపాడు, పూటుకూరు గొల్లపూడి, ఆర్లపాడు, సాబ్బాల అనుమలంక, పిన గడప, రోటువేడి మునుకుళ్ళ అక్కపాలెం గ్రామాలలో పర్యటించి, కాంగ్రెసు తలపెట్టిన అభ్యుదయ కార్యక్రమాన్ని వివరించారు. ప్రతిగ్రామంలో ప్రజల అత్యుత్సాహంతో సభలలో పాల్గొన్నారు

తిరువూరి నియోజకవర్గంలోని విసన్నపేటగ్రామంలో గత 3 వ ఎన్నికల ప్రచార కార్యాలయం తెరవబడెను.

ఈ 5 వ తేదీన కాకాని వెంకటరత్నం, కలపాల సూర్యప్రకాశరావు రేపాల బుచ్చిరాము రేపయ్య గ్రేష్టీ ప్రభృతులు కంచికచర్ల నియోజకవర్గంలోని కైరిధిరి, అన్నవరం, దొడ్డదేవరపాడు, జయంతి చనటపల్లి గ్రామాలలో సభలు జరిపారు. 'కమ్యూనిస్టుల హింసా విధానాలవలన చెడిపోయిన శాంతిని అన్యమేమీ లేదని, ఆదర్శముతో పాటు నిర్దిష్టమైన కార్యక్రమంకూడా ఉన్నది ఒక్క కాంగ్రెసుకేనని రామ రేపయ్య గ్రేష్టీ అన్నారు. కలపాల సూర్యప్రకాశరావు యలమర్రు కొటూరులో జరిగిన సంఘటనలకు జవాబు చెబుతూ అది ప్రభుత్వ అజ్ఞానమేగాక జరిగినది కాదని, పొగుజ్యవాద ప్రభుత్వ హయాంలో విరంగుకాశ్వానికి అలవాటుపడిన ఉద్యోగులవల్ల నే జరిగాయని యీవిషయం జిల్లా కాంగ్రెసు కార్యాలయానికి తెలియగానే, కాకాని వెంకటరత్నంగారు ప్రభుత్వ దృష్టికి తెచ్చినందున, ఆ దౌర్జన్యాలకు, కారకులైన వారికి తగినట్లు శిక్షించిందనీ, అవమానాలకు గురియైన వారిలో కాంగ్రెసు వారే చాలామంది అన్నారని, అందుకు కాంగ్రెసు చాలా బాధపడిందనీ అన్నారు. అనలు శాంతియుతంగా జీవితం గడుపుతున్న ప్రజానీకానికి యిటువంటి దురుద్దేశిత కమ్యూనిస్టులు తమ రాక్షస కృత్యాలద్వారా తెచ్చిపెట్టారని విమర్శించారు.

అగిరిపల్లి

ఇదివట యీ 1వ తేదీన దేవులపల్లి శ్రీరామమూర్తిగారి అధ్యక్షతన సభ జరిగింది. కాపనపల్లి కాంగ్రెసు అభ్యర్థులు మేకా రంగయ్యప్పారావు, దుగ్గిరాల బలరామ కృష్ణయ్యగార్లు సూకల వీరరాఘవయ్య దేవులపల్లి విశ్వేశ్వరం, మాదల వెంకటేశ్వరరావు గారలు ఎన్నికలలో కాంగ్రెసును గెలిపించి వలసిన అవసరాన్ని వివరీకరించారు. మాదల వెంకటేశ్వరరావుగారు తాము కమ్యూనిస్టుపార్టీనొందుకుపడినా పనులనీతిచ్చి వది వివరించి, కాంగ్రెసుద్వారా దేశానికి ప్రజాస్వామ్య పరిపాలన సుస్థిరం కాగలదని చెప్పారు. కాపనపల్లి అభ్యర్థి మేకా రంగయ్యప్పారావుగారిని, పార్లమెంటుఅభ్యర్థి దుగ్గిరాలబలరామకృష్ణయ్యగారిని గెలిపించాలని విజ్ఞప్తిచేశారు.

వెంకటగిరి

పట్టణములోని వివిధ వర్గముల కాంగ్రెసు సేవకులు, అభిమానులు సమావేశమై కాంగ్రెసు అభ్యర్థి పి. వెంకటస్వామి రెడ్డి గారిని బలపరచుటకు తీర్మానించుకొని చిల్లకూరు నారాయణరావు, పుదుచ్చేరి రామకృష్ణయ్య, గాకంటి, రంగయ్య, కె. మునిరత్నం శెట్టి, కె యల్. నారాయణ అరిగెల సుబ్బరాయులు, వి. పరసింహులు శెట్టి ప్రభృతులు 21 మందితో ఒక ప్రచార కమిటీని యేర్పాటు చేశారు.

కాంగ్రెసు అభ్యర్థి వెంకట స్వామి రెడ్డిగారు సూళ్లూరుపేట తాలూకా గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఆయా గ్రామాలలో రైతులు తిమంతి తామే కాంగ్రెసు అభ్యర్థినీ బలపరచుటకు యేర్పాట్లు చేసుకొంటున్నారు.

పాణ్యం

గ్రామ బలిజ మహాజనులు, యితర కుల పగడాల రంగయ్యగారి అధ్యక్షతన సమావేశమై ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిగా నిలిచిన కామిరెడ్డి గారికి తమ ఓట్లను యిచ్చుటకు తీర్మానించుకొన్నారు. తాలూకాలోని కోడి బలిజ మహాజనులెల్ల కాంగ్రెసు అభ్యర్థికే ఓటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పొనిక మునీంబు పి. వి. రంగనాథ రావుగారి అధ్యక్షతన సమావేశమై కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించుటకు తీర్మానించుకొన్నారు.

నార్లపురం (కర్నూలుజిల్లా)

జిల్లా కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ వి. వి. కేశవరెడ్డిగారు నార్లపురం గ్రామంలో జరిగిన సభలో ఉపన్యసిస్తూ ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులదృష్ట్యా, దేశానికి, ఆబాలగోపాలానికి కాంగ్రెసు అవసరమని, అంతా తమ ఓట్లను కాంగ్రెసుకిచ్చి దేశాభ్యుదయానికి తోడ్పడండి అని విజ్ఞప్తిచేశారు. శ్రీ కేశవరెడ్డి, కూడేళ్ళ, లద్దగిరి పెద్ద వాగిరెడ్డి వివర్తి వెంకట సుబ్బయ్యగారలు, యిటీవల రెండు మూడు రోజులు జిల్లాలో పర్యటించి కాంగ్రెసు సందేశాన్ని ప్రజలకు వినిపించారు.

భట్లపాలెం

గ్రామస్థులు యీ 2 వ తేదీన ఎలమంచిలి సుబ్బారాయుడుగారి అధ్యక్షతన సమావేశమై కాంగ్రెసుకే ఓట్లు నిచ్చ నిశ్చయించారు.

ఆదోని

బళ్లారిజిల్లా ఆంధ్ర కాంగ్రెసువారి యాజమాన్యమున పట్టణమునందు ప్రతి వార్డులోనూ ఓటర్లయొక్క కర్తవ్యాన్ని వివరిస్తు, సుమారు 200 మంది వాలంటీర్ల దళముతో ప్రచారము సాగిస్తున్నది. ఇతర రాజకీయపార్టీలు కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీలవారు గూడా తమతమ ప్రచారములు విరివిగా సాగిస్తున్నారు.

శ్రీ కె. ఎల్. ఎన్. పోమయాజులు, కోట. వంకటేశ్వరరావు గారలు ప్రతిపల్లెలందును మైక్రోఫోను జ్యాకాను, ఫీలం ద్వారాను కాంగ్రెసు ఆశయములను వాయకుల పరిస్థితులను విధి విధానములేక వివరిస్తున్నారు.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. వి. తిమ్మయ్యగారికే జయమను, ఆశాజనకములైన సూచనలు కనిపిస్తున్నవి.

చిత్తూరు

"కాంగ్రెస్ ఓడిపోతే, భారతదేశములో ప్రజాస్వామిక మార్గములకు విరుద్ధముగా కమ్యూనిస్టు నియంతృత్వ మేర్పడి స్వతంత్ర భారతము నృష్టించిన 18 కోట్ల ఓటర్ల మా పక్కటెముకలలో కలసిపోవుటయేగాక, మూడవ ప్రపంచ యుద్ధమువస్తే బలవంతంగా సోవియట్ రష్యా రక్షణార్థం భారతదేశం యుద్ధంలోకి లాగబడును. అందువలన భారతదేశం సర్వనాశనం కాగలదు.

కావున, అన్నిటిని నిదుర్కొనుటకు శక్తిసామర్థ్యములు, పరిపాలనా దక్షతయున్నగల్గి, దేశమును కురక్షితంగా కాపాడగల కాంగ్రెసుకే ఓటు నిచ్చి గెలిపించండి", అని పల్లెసీమ పత్రిక సంపాదకులు శ్రీ నాగ నరసింహులు పాయనించారు. చిత్తూరు తాలూకా పూతలపట్టు పేనుమూరు, కస్తూరిబాయనిపల్లె గ్రామములందు 27, 28, 29 తేదీలలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్. వి. రంగరాయ నాయుడుగారిని బలపరచుటకు ఏర్పాటు చేయబడిన గొప్ప బహిరంగ సభలలో ఉద్బోధించారు.

పోలీసు డిపార్టుమెంటు
(ఫైర్ సర్వీసు శాఖ)

వేలం ప్రకటన

అమ్మబడు లెన్సు MDC 885, GMC. 1940- నిడదవోలు ఫైర్ స్టేషనులో 1951 డిశంబరు 18 వ తేదీ మంగళవారం ఉ. 10 గంటలకు బహిరంగ వేలమున అమ్మబడును. కొనుగోలు నిబంధనలు దిగువ సంతకం చేసినదాని వద్దనుండి పొందవచ్చును.

బి. బి. [illegible],
డిస్ట్రిక్టు ఫైర్ ఆఫీసరు, మచిలీపట్నం

Collapsible Iron Gate



మడతలు, కొట్లకు, ద్వారములకు వలయము మడుతుకొని ఇనుప తీలపులు అందమైనవి, ఎంతో పరిమాణములో తైయారు, తక్కువ ధరకు తయారుచేసి యివ్వబడును.

వివరములకు:
SRI KRISHNA IRON WORKS
97, South Avani Street,
MADURAI (S. I.)

ప్యూమిలెట్ రుచ్యమైనది

గొంతు జబ్బులకు దేవదారు సంబంధమైనది.

ఊపిరితిత్తులను, గొంతుకను అంటురోగములనుండి రక్షించును.

బెంగాల్ కెమికల్ ప్రొడక్టు

BENGAL CHEMICAL

కలకత్తా: బొంబాయి: కాన్పూరు
మదరాసు ఏజంట్లు:
ఎస్. దేశాయ్ గాండర్ & కం.
41, బందరు వీధి, మదరాసు.

కుష్ఠు * బొల్లి

వగైరా చర్మవ్యాధులు, గజ, పవాయి, వ్యాధులకు, గ్యాంగ్రీనుకు క్వాటలాగుడు చిలం. జి. వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కర ఔషధశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

నా బిడ్డలకు ఏమి చెడు కలిగింది?

— డాక్టరుగారు చెప్పిన తరువాతనే నాకు కారణం తెలిసింది



వారికి పౌష్టికం గా అస్వస్థత లేనప్పుడు కూడ, అదే వయస్సుగల ఇతర ఆరోగ్య కరమైన పిల్లలవలెనే వారు విపరీతంగా, చక్కగా ఉంటూ యుండలేకపోయారు.

వారి బరువు కూడా తక్కువగా అగపడగానే వారి నిజంగా భయం వేసి వారిని పూర్తిగా పరీక్షించుటకు డాక్టరు గారిని పిలిపించినాను

డాక్టరుగారి సలహా:

మీ పిల్లలకు వారి భోజనమునుండి సరి పోషణ లభించుటలేదు ఎదుగుదలను, మరుకువతనమును పెంపొందించుటకు వలయు పోషణ సామాన్య అహారములో తరచుగా ఉండదు కరపుష్టిని, సత్తువను కల్గించు పోషణ నొసగుటకు మీ బిడ్డలకు నిత్యము హార్లిక్స్‌ను యివ్వండి.

హార్లిక్స్‌తో కూడ్చి వారమునిలోనే వారి బిడ్డలకు పుష్టి కలిగెను. ఇప్పుడు వారు పూర్తిగా ఉత్సాహముతో, సత్తువతో వుండియున్నారు.

హార్లిక్స్ పిల్లలకు ఎంతో మంచిది ఏలనంటే, దానియందు పూర్తి యారోగకర పరిశుద్ధమగు అత్యుత్తమమైన పుష్టినిచ్చు గుణము, దీనికి తోడు సాధారణ హార్లిక్స్ యొక్క పత్తువనిచ్చు పోషకములు కలవు... హార్లిక్స్ మాటికి మారు పాస్టు పోషణ.

ఆదనపు పోషణకై

హార్లిక్స్‌ను యివ్వండి

(ప్రభుత్వ కంట్రోలు ధరలు)
½ పౌండు టిన్ రూ. 3—10—0
¼ పౌండు టిన్ రూ. 2— 0—0
స్థానిక పన్నులు అదనము

Concentrate: Horlicks Ltd.

AIL 2602

మెట్ట తాలూకాలలో క్షామ పరిస్థితులు

ఎన్. జి. రంగాగారి ప్రకటన

విజయవాడ, డిసెంబర్ 10: గుంటూరుజిల్లాలోని పల్నాడు, పత్తెపపల్లి, చినకొండ, ఒంగోలు తాలూకాలలోనూ, కృష్ణాజిల్లాలోని నందిగామ తాలూకాలలోనూ, కడప కర్నూలు జిల్లాలలోని ప్రొద్దుటూరు, కోయిలకుంట్ల, నంద్యాల, జమ్మలమడుగు తాలూకాలలోనూ క్షామంవచ్చి పడుతున్నదని భారత్ కృషికలోక్ పార్టీ అధ్యక్షుడు ఎన్.జి. రంగాగారు ప్రకటించారు. ఈ మెట్ట తాలూకాలలోని పల్లెయులు యింతింతవరాని యీతిబాధలకు గురి అవుతున్నారని వెల్లడించారు ఈ ప్రాంతాలలో వెంటనే రిలీఫ్ పనులు, గంజిపాకే కేంద్రాలు స్థాపించి, పశుగ్రాసం విరివిగా పరఫరాచేసి కృశించిపోతున్న కర్షకులకు సహాయం చేయవలసివున్నదని ఆయన హెచ్చరిస్తున్నారు.

పి. సి. స్టోర్సు డైరక్టర్ల బోర్డు రద్దు

స్పెషల్ ఆఫీసరు నియామకం

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, డిసెంబర్ 9: విజయవాడ పి. సి. స్టోర్స్ కోఆపరేటివ్ డైరెక్టర్లబోర్డును మద్రాసు సహకార సంఘాల రిజిస్ట్రార్ ఈ నెల 6 తారీకు నాడు రద్దుచేస్తూ ఉత్తరువులు పంపారు. డిశెంబర్ 12 నుంచి స్టోర్స్ వ్యవహారాలను నడపటానికి సహకార సంఘాల ఇన్ స్పెక్టర్ శ్రీయం.నూర్య నారాయణమూర్తి స్పెషల్ ఆఫీసరుగా నియమింపబడ్డారు. ఈ ఉత్తరువు 6 నెలలపాటు అమలులో ఉంటుంది

స్టోర్స్ డైరెక్టర్లు వ్యాపారంలో అశ్రద్ధ చూపుచున్నారని, దానివల్ల నష్టం కలుగుతున్నదని రిజిస్ట్రార్ తమ ఉత్తరువులో తెలియపర్చారు.

44 మంది అభ్యర్థులకు ఆంధ్ర కాంగ్రెసు ఆర్థిక సహాయం

విజయవాడ, డిసెంబరు 10: ఆంధ్రలో కాంగ్రెసు అభ్యర్థులుగా ఎన్నికలలో పోటీచేస్తున్న 44 మందికి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసువారు 60 వేల రూ.ల ధనసహాయం చేశారు. ఈ ధనసహాయం పొందినవారిలో పెనుకబడిన తరగతుల అభ్యర్థులు గూడా ఉన్నారు. 100 లు మొదలు 2000 రూ.ల వరకూ ఆయా అభ్యర్థులకు యీ సహాయం అందినది. పి. టి. ఐ.

వేలూరులో ఇటీవల జరిగిన మదరాసు రాజ్యం పోలీసుల వ్యాయామక్రీడలను మదరాసు ముఖ్యమంత్రి శ్రీ కె. యస్. కుమారస్వామిరాజాగారు వీక్షిస్తున్న దృశ్యం (ఎడమవైపు). ఒక పోలీసు కనిస్టేబిలు పొడుగైన కర్రను ఆధారం చేసుకొని ఎత్తుగా దుముకుతున్నాడు. (కుడివైపు చిత్రం)

కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వాల గడువు

జిల్లా కాంగ్రెసు సంఘాలకు హెచ్చరిక

విజయవాడ, డిసెంబరు 10: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయం ఇన్ చార్జి అధికారి యస్. వి. యస్. ప్రసాదరావుగారు యీదినున ప్రకటన చేస్తున్నారు: 'కాంగ్రెసులో ప్రాథమిక సభ్యులను చేర్చుటకు డిశంబర్ 31 తేదీ ఆఖరుగడువు లోపల జిల్లా కాంగ్రెసు సంఘాలన్నీ సర్వం చాలి. ఏ పరిస్థితులోనూ యీగడువు పొడిగించడానికి వీల్లేదు. కాబట్టి జిల్లా కాంగ్రెసు సంఘాలన్నీ మరుసుగా పనిచేసి ప్రాథమిక సభ్యులను చేర్పించేపని 31 తేదీ లోగా పూర్తి చేయాలి. ప్రదేశ్ కాంగ్రెసు పరిస్థితి ఉన్న ప్రతి నియోజకవర్గంలోను కనీసం 500 మంది ప్రాథమిక సభ్యులను చేర్పించాలని గమనించాలన్న ప్రార్థన.

సోషలిస్టుపార్టీనుండి రాజీనామా

విడదవోలు, డిశెంబర్ 6: సోషలిస్టు పార్టీ ప్రముఖులలో ఒకరను, కుందిగొండ భామమూర్తిగారు ఎన్నికలకు అభ్యర్థులను యెంచుటలో తమకు పార్టీకి వచ్చిన అభిప్రాయభేదాలు కారణంగా పార్టీనుండి రాజీనామా ఇచ్చారు.

కాంగ్రెసునుండి రాజీనామాలు

భీమవరంతాలూకా వేంద్ర గ్రామంలో యిటీవల భూపతిరాజు సుబ్బరాజుగారి అధ్యక్షతన సమావేశమైన 400 మంది తమ ప్రాథమిక కాంగ్రెసు సభ్యత్వాలకు రాజీనామాలు యీయనిచ్చియించుకొన్నట్లు తెలుస్తున్నది.



తాంబరం క్షయాస్పత్రిలో కొత్తగా నిర్మాణమైన విద్యార్థుల వార్డును నిన్న ఇండియా ప్రభుత్వ ఆరోగ్యమంత్రిణి శ్రీమతి రాజకుమారిఅమృత్ కౌర్ గారు ప్రారంభించినప్పుడు తీసిన ఛాయాచిత్రం.

కాంగ్రెసుకమిటీలఎన్నిక

వాయిదా వేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వుత్తరువు

విజయవాడ, డిసెంబరు 10. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయాధికారి ఎన్. వి. ఎస్. ప్రసాదరావుగారు యిలా తెలుపుతున్నారు.

"కాంగ్రెసు వాసులంతా జనరల్ ఎన్నికల తాలూకు పనులలో నిమగ్నులైవున్న కారణంచేత, తాలూకా పట్టణ కాంగ్రెసు కమిటీల ఎన్నికల కోసం తీవ్రమైన కృషిచేసే పాటకాశం లేదు. ఆ కారణంచేత ఈ కమిటీల ఎన్నికలు నిరవధికంగా వాయిదా వేయటమైంది. ఇట్టి ఎన్నికలు జరగగలవని లోగడ జిల్లా కాంగ్రెసు సంఘాలు ప్రకటించివుంటే ఆ తేదీల ప్రస్తుతానికి వాయిదా వేయమని కోరుకున్నాము"

హైదరాబాదు హైకోర్టులో ఎన్నికలపిటీషన్లు

హైదరాబాదు, డిశెంబరు 10. ముగ్గురు రిటర్నింగ్ ఆఫీసర్లపై సర్టియోరరీ, మాండమస్ రిట్లు జారీచేయవలసిందని కోరుతూ వచ్చిన మూడు ఎన్నికల పిటీషనుపై న్యాయమూర్తులు శ్రీ పతిరావు పల్నీటీకర్, ఎ. శ్రీనివాసాచారిగార్లతో కూడిన హైకోర్టు డివిజన్ బెంచివారు తమ తీర్పును ప్రకటించకుండా నిలిపివుంచారు.

రాజ్యాంగంలో 329 (బి) ఆర్టికల్ దృష్ట్యా యీ మూడిరి రిట్లు జారీచేసే అధికారం హైకోర్టుకు లేదని ప్రభుత్వ న్యాయవాది మూపిన మొదటి అభ్యంతరాన్ని ఆధారంగా చేసుకొనే యీ పిటీషన్లు త్రోసివేయవచ్చునని అభిప్రాయాన్ని న్యాయమూర్తి శ్రీపతిరావు పల్నీటీకర్ వెలిబుచ్చారు.

పిటీషను దాఖలుచేసినవారు అసెంబ్లీకి యిద్దరు జనరల్ సీటుకు కాంగ్రెసు అభ్యర్థి అయిన కొమరగిరి వారాయణరావు, రిజర్వుడు సీటుకు కాంగ్రెసు అభ్యర్థి అయిన దుబ్బాక సత్యాలు, చింతాలి సీటుకు కాంగ్రెసు అభ్యర్థి అయిన జి. రామాచారిగార్లు. వీరిలో రామాచారిగారి తరఫున వాదించిన న్యాయవాది పదాశివరావుగారు, రిటర్నింగ్ ఆఫీసరు నిర్ణయం ఎన్నికలకు సంబంధించివుంటే వుండవచ్చుకానీ, అది "ఎన్నిక" మాత్రం కాదన్నారు. ప్రజాచట్టంలో యీ యబద్ధ అధికారాలు దుర్వినియోగమైనప్పుడు పరిహారానికి మార్గం కల్పించివుండలేదనీ, ఆ కారణంచేత వీటి విషయంలో తీర్పు కల్పించినట్లే అధికారం హైకోర్టుకు వున్నదనీ యీయన వాదించారు "ఎన్నిక" అనే పదానికి పోలింగు సేషన్ లో ఓటర్లు తమ ఓటును వినియోగించి ఎవరికో ఒకరిని తమ ప్రతినిధిగా ఎన్నుకొనే సమయంలో జరిగేది మాత్రమేనని యీయన అర్థం చెప్పారు. ప్రాథమిక్య దట్టంగా తీర్పు జరిగిన ప్రకటనలో ఏదోటైనే వామి సేషను దాఖలుకావాలని నిర్దేశింపబడివున్నదో ఆచోట దాఖలు చేయని కారణంచేత రామాచారిగారితో పోటీకివస్తున్న ఇద్దరు ప్రత్యర్థుల వామి సేషనులు రద్దు అయినట్లు ప్రకటించదమని కోరారు అంతేకాకుండా రామాచారిగారు తమ పిటీషన్ లో "ఎన్నిక" అనే పదాన్ని వాడివుండలేదనీ నామినేషనులు, ఎన్నిక అనేవి రెండూ వేరు వేరు విషయాలనీ యీయన ప్రతిపాదించారు. "ఎన్నిక" అనే పదం ఎన్నికల తతంగాన్ని అంతటికీ కలిపి అన్వయించుకోగలదనీ, ఈ వుద్దేశ్యంతోనే రాజ్యాంగంలో ఆ పదం వాడిబడివున్నదనీ ప్రభుత్వ న్యాయవాది వివాయకం వుపన్యాసాగారు వాదించారు.

(స్వ వి.)

మాజీమంత్రుల కేసు

డివిజన్ బెంచి ఎదుట అడ్వకేట్ జనరల్ వాదన

సికింద్రాబాద్, డిశెంబర్ 10:— కేసువిచారణను ప్రత్యేక న్యాయమూర్తి కుమారయ్యగారి బద్దనుంచి తప్పించమని 'మాజీ మంత్రులు' కేసులో కాశింరజ్వీ, తదితర ముద్దాయిలు పెట్టుకొన్న దరఖాస్తు విషయంలో హైకోర్టు డివిజన్ బెంచి ఎదుట అడ్వకేటుజనరల్ రాజంఅయ్యర్ గారు తమ వాదనలను వేసుకూడా కొనసాగించారు. చార్జిషీటులో ఏకోణాన్నుంచి జరిగాయని ముద్దాయిలు చేసిన ఆరోపణ అందివచ్చేటట్టే న్యాయమూర్తి కుమారయ్యగారు అందు విషయమయి పూర్తిపరిశీలన జరుపవలసిందిగా వుత్తరువు చేసివున్నారనీ, ఆ పరిశీలనవల్ల ముద్దాయిలు చేసిన ఆరోపణ ఏ మాత్రమూ ఋజువుకాలేదనీ రాజంఅయ్యరు డివిజన్ బెంచికి నివేదించారు. నేడు కోర్టుముగిసే వేళకు అయ్యరు గారు ఇంకా వాదిస్తూనేవున్నారు.

శ్రీ వావిళ్ల వెంకటేశ్వరశాస్త్రి చిత్రపట ఆవిష్కరణము

మదరాసు, డిసెంబరు 10. న్యాయ. సత్యనారాయణగారు నిన్న జాతీయాంధ్ర మహాజనసభ హాలులో భాషోద్ధారక శ్రీ వావిళ్ల వెంకటేశ్వర శాస్త్రిల చిత్రపటమును ఆవిష్కరించారు. ఈ సభకు పలువురు పురప్రముఖులు హాజరైనారు మహాజనసభ అధ్యక్షులు శ్రీ ఆర్ ఆర్. దళవాయిగారు ఆహూతులకు స్వాగతి మొసగుచూ శ్రీ వావిళ్ళ వెంకటేశ్వర శాస్త్రులుగారు మహాజనసభ పాతసభ్యులని వారి దక్షత భాషాసేవను ప్రస్తుతించారు.

శ్రీ సత్యనారాయణ రావుగారు మాట్లాడుతూ విశేష భాషా సేవచేసిన శ్రీ శాస్త్రులవారి ఛాయా చిత్రము ఆవిష్కరించడం తాను గౌరవంగా భావిస్తున్నానన్నారు. ఆయన ప్రతిభాశాలిఅయిన ప్రచురణ కర్తయేగాక విజ్ఞానవంతుడు కూడా అయియున్నారని చెప్పారు. శ్రీ శాస్త్రిల్లవారు రాజకీయములలో వేగాక వగర పౌర సభలలో పథ్యులుగానుండి కూడా సేవ చేశారని ఆయన చిత్రం ఎచ్చోటైనా అలంకరణమగునని నుడివారు.

శ్రీ విడదవోలు వెంకట్రావుగారు, శ్రీ వి. కాశీదాస్ గారు కూడా శ్రీ శాస్త్రిల్లవారి సుగుణాలను, భాషా సేవలను కూర్చి ఉద్గడించారు.

శ్రీ బి. లక్ష్మీనారాయణగారు మహాజనసభ తీరపున చిత్రపటమును స్వీకరించి సభ్యులకందరికీ వందనములు తెలిపారు.

మదరాసు శెట్టిబలిజ యువకసంఘం

మదరాసు, డిశెంబరు 10: మదరాసు శెట్టిబలిజ యువక సంఘ సభ నిన్న పాయింట్ గం జార్జిటవును అణ్ణాపిళ్లి వీధిలో శ్రీ కొవ్వూరి పట్టాభి రామయ్యగారి అధ్యక్షతను జరిగింది సభవారు యీ క్రింది తీర్మానాలను ఆమోదించారు

శెట్టిబలిజ సంఘంలో పలుకుబడి లేకున్నప్పటికీ శ్రీ కే సూర్యనారాయణ అనువరితుడు డిశెంబరు 8 వ తేదీని తూర్పు గోదావరిజిల్లా శెట్టిబలిజ పార్లమెంటరీ బోర్డుపేర గావింపచేసిన తీర్మానం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగాను అక్రమంగా మన్నించుచు యీ సభవారా తీర్మానమును ఖండిస్తూ శెట్టిబలిజ సంఘంవారెవరూ దానిని ఆమోదింపదని కోరుతున్నారు. శెట్టిబలిజలు ఎన్నికలలో కాంగ్రెసు ప్రతినిధులను శెట్టిబలిజ యితర జనకట్టడ్డ జాతుల ప్రతినిధులనే బలపరచాలని యీ సభవారు కోరుతున్నారు శెట్టిబలిజల ఉపకార నిధులకు హాస్టెల్ గ్రాంటులనిమిత్తం యిదివరకు కొనగిన యూ.

8 లక్షలు గాక మరి 8 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసినందుకు యీ సభవారు మదరాసు ప్రభుత్వానికి కృతజ్ఞతను తెలుపుతున్నారు

రాజపూరు గ్రామంపై దుండగుల దాడి

పోలీసు పటేల్ తో సహా ముగ్గురి హత్య

హైదరాబాదు, డిశెంబరు 10: కుల్బర్గా జిల్లాలోని రాజపూరుగ్రామంలో (పీతాపూరు తాలూకా) పోలీసు పటేల్ తో సహా ముగ్గురు వ్యక్తులను సాయుధ దుండగులు యీ 8 వ తేదీన చంపివేసినట్లు వేడిక్కడకు వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. 30 మంది వాకాలున్న యీ దుండగుల జట్టు పోలీసు పటేల్ మాణిక్య రావుగారు తన మిత్రులతో మాటలాడుకొంటూ వున్న సమయంలో ఆయన యింటిలోనికి హఠాత్తుగా ప్రవేశించారట. మాణిక్యరావు, వారాయణరావు, జయరాం అనే అముగ్గురు వ్యక్తులపైకి తుపాకులు కాల్చారనీ, తత్ఫలితంగా వారుముగ్గురు తక్షణమే మరణించారనీ తెలుస్తున్నది.

పీరు చేసిన ఆర్తనాదం విని యింటిలోనివారు, చుట్టు ప్రక్కల వుండేవారు అక్కడకు పరిగెత్తారు కానీ దుండగులతో తలబడలేక పోయారు. పోలీసుపటేల్ తాలూకు పచారీ దుకాణానికి బట్టలఅంగడికీదుండగులు నిప్పుపెట్టి 15తులాలబంగారంతోనూ, రు. 1500/-ల రొక్కంతోనూ పారిపోయారు. మాణిక్యరావుగారి భార్య ఆకటెక చీకటి రాత్రి పోలీసు స్టేషనుకు వెళ్లి ఫిర్యాదు చేసింది. పోలీసు దర్యాప్తులు సాగుతున్నాయి. (స్వ వి)

నాజీపేట గ్రామంపై జుల్మానా

సికింద్రాబాదు, డిశంబరు 10 — నిజామాబాదు జిల్లాలోని నాజీపేట గ్రామస్థులపై రు. 5 వేల సామూదాయిక జుల్మానా విధించినట్లు హైదరాబాదు ప్రభుత్వి గెజెట్ వల్ల తెలుస్తున్నది. ఈ గ్రామప్రజలు కొన్ని నేరాలు చేసినట్లూ, శాంతి భద్రతలకుభంగం కలిగేవిధంగా వ్యవహరించినట్లు ఆరోపించ బడింది.

ఫూల్ చంద్ గాంధీ గారిపై ఆరోపణలు

ఆధారరహితాలని ప్రజా సంబంధశాఖ డైరెక్టరు ఖండన

హైదరాబాదు, డిశంబరు 9. ఉస్మానాబాదులోని తమ నియోజకవర్గాలలో పోటీచేయవచ్చిన 15 మంది యితర అభ్యర్థుల నామినేషన్ కాగితాలను ఆరోగ్యశాఖ మంత్రి ఫూల్ చంద్ గాంధీగారు వాకటం చేశారనీ, ఉస్మానాబాదు కలెక్టరును ఇందుగూర్చిన పూర్తి వివరాలు నివేదించమని హోంశాఖ మంత్రి వుత్తరువు చేశారనీ కొన్ని పత్రికలలో పడ్డవార్త అబద్ధమూ, ఆధారరహితము అని ప్రజా సంబంధ సమాచారాలశాఖ డైరెక్టరు జారీచేసిన పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది.

ఫూల్ చంద్ గాంధీగారికి ఆదిలో ఉస్మానాబాదు అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు కాంగ్రెసు వారి టిక్కెట్టు యిచ్చారు. కానీ తరువాతి గాంధీగారు ఎన్నికల సంఘం వారి ఆమోదాన్ని పొందిన మీదట నే ఒమెర్గా నియోజక వర్గంలో తమ నామినేషన్ దాఖలు చేయటం జరిగింది

(స్వ. వి.)

ఫ్రెంచి ఇండియా ఎన్నికల బహిష్కరణ

కారైకల్ ప్రజల నిశ్చయం

కారైకాల్, డిశంబరు 9 ఫ్రెంచి ఇండియా శాసనసభకు జరగబోయన్న ఎన్నికలను బహిష్కరించాలని కారైకల్ భారతదేశమ్మేళవార్త కాంగ్రెసు తీర్మానించింది. 1949 లో అఖిల భారతకాంగ్రెస్ మూడవ ప్రకారం ఏర్పడిన యీ సంస్థలో భారతదేశంలో ఫ్రెంచి ఇండియా కలిసిపోవాలని కోరే సంస్థలన్నీ ఉన్నవి.

ఇదేసంకల్పాన్ని ఉద్ఘాటిస్తూ ఫ్రెంచి ఇండియా జాతీయపక్షాల వాయకులంతా 6 వ తేదీన ప్రకటనలుచేశారు. ఈ ఎన్నికలు 16 వ తేదీన జరగవలసి ఉన్నది.

పోలీసు సబ్ యిన్ స్పెక్టరు బర్తరఫు

డిటెన్యూ భార్యపట్ల అవమానకరంగా వ్యవహరించిన ఫలితం

మద్రాసు, డిసెంబరు 10. ఒక కమ్యూనిస్టు డిటెన్యూ యింటిలో రాత్రిపూట కమ్యూనిస్టులలోపం కతక పలసివున్నదనిఅంటూ ప్రవేశించి ఆ డిటెన్యూభార్యపట్ల అవమానకరంగా వ్యవహరించినట్లుగా ఆరోపించబడిన ఒక పోలీసు సబ్ యిన్ స్పెక్టరుకు విధించిన శిక్షను ప్రభుత్వం పునఃపరిశీలించింది. ఈ సందర్భంలో పూర్తిగా దర్యాప్తులు చేయవలసిందని ప్రభుత్వం లోగడ వుత్తరువుచేసింది. ఆభ్యమయిన సాక్ష్యాన్ని బట్టి సబ్ యిన్ స్పెక్టరు పదవి ప్రభుత్వోద్యోగి పదుచులో పలసినదానికంటే చాలా హీనంగా వున్నట్లు ప్రభుత్వానికి ఋజువుకాగా ఆతనిని పనిలోనుంచి తొలగించాలని వుత్తరువు జారీ చేయబడింది.

తిరిగిబద్దం యల్లారెడ్డి గారి విడుదల

హైదరాబాదు, డిసంబరు 7: పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంటు సభ్యుడు బద్దం యల్లారెడ్డిగారిని మళ్లీ విడుదల చేసినట్లు యిక్కడి ఫ్రంటు కార్యాలయానికి వచ్చిన వార్తలను బట్టి తెలుస్తున్నది యల్లారెడ్డిగారిని ఈ 7 వ తేదీన పోలీసులు అరెస్టు చేసిన విషయం పాఠకులకు విదితమే.

రాజకీయ ఖైదీల విడుదలకై జమయత్ వుల్ వులేమా అధ్యక్షుని అభ్యర్థన

హైదరాబాదు, డిశెంబరు 9: సంస్థానంలోని అందరు రాజకీయ ఖైదీలను విశుదలచేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేటందుకు తగిన వాతావరణం కల్పించమని అర్థిస్తూ జమయత్ వుల్-వులేమా సంఘాధ్యక్షుడు మౌలానా హామీదుద్దీన్ ఖుర్షీ సెహ్రూకు పేడొక తంతి మూలకమైన విజ్ఞప్తిని అందచేశారు. ఈమాదిరి విజ్ఞప్తులను కేంద్రప్రభుత్వ సంస్థానాల శాఖమంత్రికి, విద్యాశాఖ మంత్రికి కూడా అందచేశారు ఈ విడుదల సంస్థానంలో సెహ్రూగారి పర్యటన ప్రారంభిమయ్యే యీ 15 న జరగడం మంచిదని కూడా సూచించారు. (స్వ. వి)

లారీక్రిందపడి ముగ్గురి మరణం

హైదరాబాదు, డిశెంబరు 10: నిజామాబాదు జిల్లాలోని బోధన్ వార్సీరోడ్డుపై యీ రోజు సున్నం మోసుకుపోతున్న ఒక లారీ తిలక్రిందులై ముగ్గురు మనుష్యులు చనిపోయినట్లు, మరి యిద్దరు గాయపడినట్లు తెలుసున్నది. (స్వ వి.)

ఫిలిప్పీన్సులో అగ్ని పర్వత ప్రజ్వలన

మనిలా,, డిసెంబరు 9: హిబూక్ అగ్ని పర్వతం పేలటంవల్ల 2 వేల ప్రజలను పొగొట్టుకున్న కామిగ్విన్ ద్వీపానికి ఇంకా విముక్తి కలిగినట్లు లేదు. ఫిలిప్పీన్ పశ్చిమతీర పసిమీపంలో విస్తున్న తుపాను గాలులు అగ్నిపర్వతం మీదుగాలీచి, తూర్పు తీరంలోఉన్న గ్రామాలిమీద నిప్పు కణాలనూ, పేడి బూడిదనూ చల్లుతున్నవి.

అగ్ని పర్వతి ప్రకోపానికి తప్పించుకుని బయటపడిన ప్రజలకు ఆశ్రయమిచ్చిన కొటర్మన్ పట్టణానికి పిటి వల్ల ప్రమాదం కలిగేట్లు కనిపిస్తున్నది.

అమలాపురం విద్యా వారోత్సవాలు

అమలాపురం, డిసెంబరు 9: స్థానిక బోర్డు హైస్కూలు పౌరసమితి సంఘ యాజమాన్యాన విద్యా వారోత్సవాలు గత 24 వ ప్రారంభిమై 30 వ తేదీ సమాప్తమైనవి. కొత్తపేట, మామిడిపల్లి, ముక్త్యేశ్వరం, పేరూరు తాలూకాల విద్యాసంస్థల ఉపాధ్యాయులు విద్యార్థులు యీ ఉత్సవాలలో పాల్గొన్నారు.

మొదటిరోజు విద్యార్థులు, ఉపాధ్యాయులు బ్రాహ్మణులచే వేదమంత్రాల పఠనంతో పట్టణంలో నిముఖ్యవీధులనుండా ఊరేగింపుగా తిరిగారు హైస్కూలు హెడ్మాస్టరు, ఆహ్వాన సంఘాధ్యక్షుడు కె. పాలయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

అనేకమంది విద్యావేత్తలు యీ ఉత్సవాలలో పాల్గొన్నారు. రామకృష్ణ మఠానికి చెందిన శ్రీ స్వామి నిత్యానంద బోధానం దక్షి, విద్య, మతిములనుగురించి, వి. కామేశ్వరరావు గారు కవిత్వం పోషణులను గురించి, దామెర్ల వెంకట్రావుగారు భారతీ రాజ్యాంగ విధానంగురించి, బులుసు అప్పన్నగారు భగవద్గీతా సందేశాన్ని గురించి, కడియూల వీతారామశాస్త్రిగారు భారతి కవితలను గురించి, అనంతపద్మనాభ శాస్త్రిగారు శ్రీ కృష్ణుని విద్యా జీవితాన్ని గురించి ప్రసంగించారు. మూడిరెడ్డి సోదరీ మణులచే నాట్య ప్రదర్శనం కూడా జరిగినది

అఖిల భారత జాన, అనసూయాల రావు రావుగారు, స్కౌటింగ్ నుగురించి తమ విదేశ యాత్రానుభవాన్ని గురించి చెప్పి, ఆయా పోటీలలో నెగ్గినవారికి బహుమతులు పంచారు. హైస్కూలు పారస్వతిసంఘ కార్యదర్శి వి. వి. సత్యనారాయణ, 1950-51 కార్యదర్శి నివేదిక చదివారు.

గ్రామ అమలాపురం జూనియర్ ఫెయిర్స్ సొసైటీవారు నాటకం ప్రదర్శించారు. (స్వ. వి.)

ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్, హైదరాబాద్

6 ఫిబ్రవరి 1952 నుండి 9 మార్చి 1952 వరకు

హైదరాబాద్ ప్రభుత్వమువారి ప్రత్యేక ఆదరణక్రింద జరుపబడును

మీ స్టాల్సు వెంటనే బుకింగుచేసుకొనండి

ప్రాస్పెక్టసులు, ఇతర భోగట్టాకొరకు వ్రాయవచ్చును.

ఆనరరీ సెక్రటరీ

ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్

ముకరం జాహీరోడ్డు — హైదరాబాద్ డెక్కన్

టెలిఫోన్ : 4558 Telegrams -"EXHIBITION"

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

సీజన్ డిపాజిట్లు

మద్రాసు బ్యాంకులో బ్యాంకు బ్రాంచీలలోను ఇచ్చు సీజన్ డిపాజిట్లు మూడు నుండి ఆరునెలలవరకు రు. 10,000/-లు అంతకు పై మొత్తములు దీసుకు వడ్డీరేట్లకు తీసుకొనబడును.

3 & 4 నెలలకు నం 1-కి 2½%

5 నెలలకు " 2¾%

6 నెలలకు " 3%

(ఆట్టి డిపాజిట్లు 1952 సెప్టెంబరు 30 వ తేదీ తరువాత నిలవయుండనీయబడవు)

(బోర్డు వారి ఆజ్ఞమేరకు)

ఎన్. గోపాలయ్యర్,

కార్యదర్శి.

ప్రతి వ్యవసాయదారునిమీద తన భూమిమంది ఎక్కువగా పలసాయము విచ్చేటందుకుగాను తమ అవసరించే పద్ధతులలో తగుమార్పులేసే బాధ్యతవున్నది

కూపరు మరవాగట్లు తేలికగాను, బాగుగాను దున్నుటకు శాస్త్రయుక్తముగా తయారుచేయబడినవి ఇవి బరువైన పనుంటకు అవసరం, దున్న వల్లని మెకనైజ్ అవసరంతో తయారు చేయబడినవి.

ఈ మార్కు ప్రతికూపరు వాగటి పంట మీద ఉండును. ఈ మార్కు, కూపరు వాగటి నాణ్యతకైన గుర్తుమంతు గారంటీ చేయును

కూపర్ ఇంజనీరింగ్ లిమిటెడ్

సతారా రోడ్డు, సతారా డిస్ట్రిక్టు

"వాల్చందు గ్రూపు" పరిశ్రమ

SISTA S-CE-56.

ఏజంట్లు. మార్టిన్ బర్న్ అండ్ కో.(ఇండియా)లిమిటెడ్, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు

ఆ కడుపునొప్పి బాధను ఇప్పుడే అణిచి వేయండి!

నిర్లక్ష్యంచేయబడిన అజీర్ణబాధ బాలాప్రమాదకరమౌతుంది

మీకు వాస్తవంగా ఇష్టమైన అనేక ఆహారపదార్థాలు అజీర్ణతకు మూలంగా మారినవేస్తే, జీవితం నరకం వచ్చినట్లుంటుంది. మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు ప్రపంచమంతటా అనేక వేలమందిని అజీర్ణబాధా విముక్తులనుచేసి తోడ్పడినది. అదే విధంగా దానిని మీకుకూడా తోడ్పడ నివ్వండి

ఒక్క మోతాదు కొన్ని క్షణాలోపునే అజీర్ణబాధను నివారిస్తుంది. దీని నియమంగా సేవిస్తే, అజీర్ణానికి మూలకారణమైన పరిస్థితి బాలపరకు పక్షవలంబనుతుంది. నిర్లక్ష్యంచేయబడిన అజీర్ణబాధ బాలాప్రమాదకరమైనదనీ, నేడు అస్వస్థతే మున్ముందు తీవ్రపరిణామకారణమౌతుందనీ, తుదకు అతిప్రమాదకరమైనట్టి, మరణ కళ్యంకానట్టి పరిస్థితి ఏర్పడుతుందన్న సంగతిని జ్ఞాపకం ఉంచుకోండి. కనుక మీరు మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరుపై భారంవేసి, జీవితాన్ని పార్శ్వకమొదవు కోదానిత్తె, మీకు నచ్చినట్టి పుష్టికరమైన రకరకాల రుచ్యమైన ఆహారపదార్థాలను సేవించే భాగ్యంపొందండి.

జ్ఞాపకం ఉంచుకోండి. మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు జగద్విఖ్యాతమైనది-కనుక, అనేకమంది దీనిని అనుకరించడానికి ప్రయత్నిస్తారు. అందువలన "ఆరెక్స్ వి. మెక్లీన్" వంకకం ఉన్న అసలైన పదార్థమే మీరు జాగ్రత్తగా కనిపెట్టకొనాలి.

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడరు

వ్యాపార వివరాలకై వ్రాయండి:- జె. ఎల్. మోరిసన్, సన్ అండ్ కోస్ (ఇండియా) లిమిటెడ్, మహాలక్ష్మీదేవాలయం ఎదుట వార్డెన్ రోడ్డు, బొంబాయి 26.

MSY L Tel.

గోపాల్ పురం ఆస్తులఅమ్మకం

ఒరిస్సాలో గంజాంజిల్లా గోపాల్ పురమునందు, బీచ్ రోడు ఎదురుగావున్ను బ్లూహెవన్ హోటల్ అనుకొనియున్న పముద్రపు ఒడ్డు ఆస్తి మంచిస్థితిలో వున్నది, మొత్తం షూమారు 50,000 చదరపు అడుగులు, కట్టడములు యేరియా 18,000 అందులో ఆఫీసు బిల్డింగు, గరాజ్, క్వార్టర్లు, రెండు గిడ్డంగులు వగైరాలు కలదిన్నీ, గంజాంజిల్లా పోర్టు గోపాల్ పురం గ్రామమందు, "హలిడే ఇన్" హోటల్ సమీపమున షూమారు I-68 ఎకరములు గల సర్వే నం. 156 రు. గల మరియొక స్థలమును అమ్మబడును.

వివరములకు:

సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ లిమిటెడ్.,

బలార్డు ఎస్టేటు, బొంబాయి.

తాతా అగ్రికో పనిముట్లు

అధికాహారోత్పత్తికి అతనికి సహాయపడును

దిట్టమైన, చాలా కాలం ఉపయోగింపబడు. మరియు, సులభాయాసంతో పని చేయగల అగ్రికో పనిముట్లు దేశంలోని వ్యవసాయదారు అతి ముఖ్యంగా కోరదగునవి. ఘనవంతమైన వ్యవసాయముచు ఇవి అత్యవసరమైన సాధనములు.

అతి నేద్యపు పనికి కావలసిన ఒక అగ్రికో పనిముట్టు గలదు.

పారలు:

అనేక విధముల పనులు చేయుటకు తగిన విదు రకములలో కలవు. ఇవి హైకార్బన్ కల, తామమును కూడియు ఉక్కుతో మిగత అగ్రికో పనిముట్లవలె తయారు చేయబడినవి.

మమ్మట్టీలు.

జనప్రియమైన రాయి మెడ్రాసు మమ్మట్టీలు గలవు. పదునైన అంచులుగల వీటితో భక్కని పని చేయగ బరువుసరి సమానముగ తయారు చేయబడిన ఈ సాధనములతో పని చేయుట చాలా సులభము.

పికాసీలు మరియు కుచ్చియున పికాసీలు: రకరకాల కార్యములందు ఉపయోగింపబడుటకు. చాలుగ తరహాలలో అసమానముగా పరికల్పితమైనవి. వీటి మొనలు ఎప్పటికీ పదునుగా వుండునటులు, దృఢముగా తయారు చేయబడినవి. అతి దిట్టమైన పనిముట్లు. చాలా